DATE: 07-07-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 85

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

గురువారం 07 జూలై, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



దేశ వ్యాప్తంగా జోరందుకున్న వానలు ముంచెత్తుతున్న భారీ వర్షాలు 5లో



బూస్టర్ డోస్‌పై కేంద్రం కీలక నిర్ణయం గ్యాప్‌ను 9 నుంచి 6 నెలలకు కుదింపు 5లో



## సామాన్యుడిపై గ్యాస్ బండ భారం

- మరో 50 రూపాయలు పెంచిన చమురు సంస్థలు
- మంచిరోజులు వచ్చాయంటూ కేటీఆర్ సెటైర్లు
- గ్యాస్ ధరలపై మహిళా కాంగ్రెస్ ఆందోళన
- గాంధీభవన్ వద్ద కేంద్రం దిష్టిబొమ్మ దగ్ధం

న్యూఢిల్లీ,జూలై6: సామాన్యుల నడ్డి విరిచేలా చమురు సంస్థలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పెట్రోల్, డీజిల్‌తో పాటు గ్యాస్ ధరలను పెంచేస్తున్నాయి. మరోసారి గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండ్ ధర - మిగతా 2లో



# బీజేపీ వ్యూహం

దక్షిణాది ప్రముఖులకు రాజ్యసభ నామినేటెడ్ పదవులు

విజయేంద్ర ప్రసాద్‌తో పాటు ఇళయరాజా, పీటీ ఉషా, వీరేంద్ర హెగ్డే

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

## ప్రత్యేక అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,జూలై6: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి కోటాలో నలుగురు దక్షిణాది సెలబ్రిటీలను రాజ్యసభకు నామినేట్ చేసింది. సినీ, క్రీడా, ధార్మిక రంగాలకు చెందన ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఇళయ రాజా, ప్రముఖ దర్శక-రచయిత కే.విజయేంద్ర ప్రసాద్, పరుగుల రాణి పీటీ ఉషతో పాటు ధర్మస్థల ఆలయ ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడేలను రాజ్యసభ సభ్యులుగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ట్విటర్ ద్వారా నలుగురినీ విడివిడిగా అభినందించారు. క్రీడారంగంలో పీటీ ఉష సాధించిన విజయాలు ఎంతో ప్రశంసనీయమని, అలాగే ఎంతో మంది క్రీడాకారులను తయారు చేస్తున్న ఆమె కృషి కూడా అంతే ప్రశంసనీయమని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఇక సంగీత దర్శకుడు ఇళయరాజా గురించి ప్రస్తావిస్తూ ఆయన సృజనాత్మక కళ ఎన్నో భావోద్వేగాలకు ప్రతిబింబంగా నిలిచిందని కొనియాడారు. ఆయన ఎదిగొచ్చిన నేపథ్యం, సాగించిన జీవన ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కొన్ని తరాలను ఆయన సంగీతంతో అలరించారని ప్రశంసించారు. ధర్మస్థల ఆలయ ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడే గురించి ప్రస్తావిస్తూ.. - మిగతా 2లో

## నేటితో ముగియనున్న నఖ్వీ పదవీకాలం

- ఒకరోజు ముందే మంత్రి పదవికి రాజీనామా
- ఉపరాష్ట్రపతి ఎంపికపై సర్వత్రా ఊహాగానాలు



న్యూఢిల్లీ,జూలై6: కేంద్ర మంత్రి ముక్తార్ అబ్బాస్ నఖ్వీ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేయనున్నారన్న వార్తల నేపథ్యంలో ఆయన పదవి నుంచి తప్పుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పదవి ముగియడంతోనే ఆయన రాజీనామా చేసినట్లు సమాచారం. ఇదిలావుంటే ఉదయం ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసిన అనంతరం నఖ్వీ రాజీనామా నిర్ణయం ప్రకటించారు. రాజ్యసభ సభ్యుడైన ఆయన పదవీకాలం - మిగతా 2లో

# తెలంగాణలో సాఫ్రాన్ గ్రూప్ పెట్టుబడులు

పెట్టుబడికి పెట్టేందుకు ఫ్రెంచ్ కంపెనీ ఆసక్తి

స్వాగతించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,జూలై6: తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తీవ్ర ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వచ్చింది. ఫ్రెంచ్ కంపెనీ సాఫ్రాన్ గ్రూప్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. దీంతో ఫ్రెంచ్ కంపెనీ సాఫ్రాన్ గ్రూప్ నిర్ణయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ స్వాగతించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మెగా ఏరో ఇంజిన్ ఎంఆర్ఓ ఏర్పాటుకు సాఫ్రాన్ నిర్ణయించిందన్నారు. హైదరాబాద్‌లో సాఫ్రాన్ ఏర్పాటు చేసే - మిగతా 2లో

## విద్యార్థులకు పట్టెడన్నం కూడా కరువే

ఇదే బంగారు తెలంగాణ అంటూ బండి ట్వీట్

హైదరాబాద్,జూలై6: టీఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు ప్టటెడన్నం కూడా పెట్టలేకపోతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. పురుగులతో ఉన్న అన్నాన్ని పిల్లలకు పెడుతున్నారంటూ - మిగతా 2లో

## సంక్షోభంలో బ్రిటన్ ప్రభుత్వం

- వరుసగా మంత్రుల రాజీనామాలు
- చలించేది లేదన్న ప్రధాని బోరిస్ జాన్సన్

లండన్,జూలై6: బ్రిటన్‌లో బోరిస్ జాన్సన్ ప్రభుత్వం సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రధాని జాన్సన్‌పై విశ్వాసం కోల్పోయామని చెబుతూ మంగళవారం ఇద్దరు సీనియర్ మంత్రులు తమ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో ఇద్దరు మంత్రులు కూడా రాజీనామా చేశారు. శిశు, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విల్ క్విన్ ట్విటర్ వేదికగా తన రాజీనామాను ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పదవి నుంచి వైదొలగడం కంటే తనకు మరో అవకాశం లేదని పేర్కొన్నారు. - మిగతా 2లో

## ప్రజానాడి






### రాష్ట్రంలో బాగా పెరిగిపోతున్న

# భూ సమస్యలు

## ధరణితో దరిద్రం వచ్చినట్లయ్యింది

దున్నేవాడికి భూమి ఇచ్చిన ఘనత ఇందిరాగాంధీదే

- దున్నేవాడికి భూమి లేకుండా టీఆర్ఎస్ కుట్రలు
- ఔటర్ చుట్టూ మాయం అవుతున్న భూములు
- ధరణి సమస్యలపై ధర్నాలో కాంగ్రెస్ నేతల మండిపాటు
- ధరణిలో పోర్టల్‌ను రద్దు చేయాల్సిందే
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రద్దు చేస్తాం
- ధరణి రికార్డుల్లో భూయజమానుల పేర్లు మాయం
- ఇబ్రహీంపట్నం కాల్పుల ఘటనకు 'ధరణి' పోర్టలే కారణం
- నష్టపరిహారం అడిగిన నిర్వాసితులను జైల్లో పెడతారా
- గిరిజనుల పోడు భూములు లాక్కుంటున్నారు
- ఐకియాకు 15 ఎకరాలు ఏ లెక్కన కట్టబెట్టారు
- ప్రభుత్వమే భూకబ్జాదారు అన్న పిసిసి చీఫ్ రేవంత్

హైదరాబాద్,జూలై6: రాష్ట్రంలో భూ సమస్యలు బాగా పెరిగిపోతున్నాయని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు. ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధరణి రచ్చబండ కార్యక్రమంలో నేతలు పాల్గొని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ధరణి వచ్చి దరిద్రం వచ్చినట్లైందని దుయ్యబట్టారు. దున్నేవాడికి భూమి ఇచ్చిన ఘనత ఇందిరాగాంధీదేనని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ అన్నారు. ధరణి పోర్టల్ ఎందుకు తీసుకొచ్చారో సీఎం కేసీఆర్‌కైనా తెలుసా అని ప్రశ్నించారు. దొరలకు లాభం చేసేందుకే ధరణి ఆరోపించారు. నగరం చుట్టూ ఓఆర్ఆర్ వచ్చాకా భూముల రేట్లు విపరీతంగా పెరిగాయని వీహెచ్ అన్నారు. ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న పేదల భూములను పెద్దలకు రాసిచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే లోపు ఉన్న భూములు మాయం చేస్తారని వీహెచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లుండి హెచ్ఎండీఏ ముందు నిరసన చేపడతామని హెచ్చరించారు. ÷రిళిట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. పేదల భూములను దొరలు ఆక్రమిస్తున్నారు. ఓఆర్ఆర్ చుట్టూ భూములన్నీ కబ్జా చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చేసరికి అన్ని భూములు కాజేస్తారు. ఇప్పటి నుంచే మనమంతా కలసికట్టుగా దీనిపై పోరాటం - మిగతా 2లో

## నేటినుంచి కాకతీయ వైభవ వారోత్సవాలు

- అత్యంత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు
- కాకతీయుల వారసుడు కమల్ చంద్ర భంజ్ దేవ్‌కు ఆహ్వానం



వరంగల్,జూలై6: చారిత్రక వరంగల్ నగరంలో7వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే కాకతీయ వైభవ వారోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నారు. తెలంగాణ పర్యటకశాఖ ఇందుకు ప్రత్యే ఏర్పాట్లు చేసింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను కూడా మంత్రి కెటిఆర్ విడుదల చేశారు. కాకతీయుల వైభవాన్ని ప్రజలకు మరోసారి గుర్తు చేయడానికి, ప్రస్తుత తరానికి వారి పరిపాలనా వైశిష్ట్యాన్ని తెలియచేయడానికి ఈ నెల 7 నుం చి - మిగతా 5లో

## గిరిజన గురుకులాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య

నూతన గురుకులాల ఏర్పాటుపై మంత్రి సత్యవతి సమీక్ష

హైదరాబాద్,జూలై6: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారని గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. గిరిజన గురుకులాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ సంవత్సరం ఏర్పాటు చేయనున్న నూతన గురుకులాలు, స్టడీ సెంటర్ల ఏర్పాటుపై హైదరాబాద్ లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ లో అధికారులతో మంత్రి సత్యవతి రాథోడ్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగుల భర్తీ చేపడుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో మరికొన్ని స్టడీ సర్కిల్స్ ఏర్పాటుకు కార్యాచరణ - మిగతా 5లో

# సామాన్యుడిపై గ్యాస్ బండ భారం

మొదటిపేజీ తరువాయి..

మరోసారి పెరిగింది. గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల సిలిండర్ ధర 50కి పెంచుతూ చమురు కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో హైదరాబాద్‌లో డొమెస్టిక్ సిలిండర్ ధర 1055 నుంచి రూ. 1105కి చేరింది. పెంచిన ధరలు తక్షణం అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఢిల్లీలో రూ. 1053గా ఉంది. దేశ వాణిజ్య రాజధాని ముంబాయిలో రూ. 1002.50 నుంచి రూ. 1052.50, కోల్ కతాలో రూ. 1,029 నుంచి రూ.1,079కి చేరింది. చెన్నైలో రూ.1,058.50 బదులుగా రూ. 1,068.50 చెల్లించాల్సి ఉంటుంది. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ. 8.50 తగ్గడం విశేషం. సాధారణంగా ప్రతి నెలా 1వ తేదీన వీటి ధరల్లో మార్పులు చేర్పులు ఉంటాయి. ఈ నెల 01న 19 కిలోల సిలిండర్ ధరను రూ. 183.50 మేర తగ్గించిన విషయం తెలిసిందే. పెరిగిన గ్యాస్ ధరలతో సామాన్యులపై ప్రతికూల ప్రభావం పడనుంది. అదేవిధంగా ఐదు కేజీల డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.18 పెరిగింది. ఈ నెల 1న వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.198 తగ్గించిన విషయం తెలిసిందే. గ్యాస్ సిలిండర్ ధర పెంపుపై మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'మంచి రోజులు వచ్చేశాయ్.. అందరికి శుభాకాంక్షలు. వంటింటి గ్యాస్ లిండర్ ధరను కేంద్రం మరో రూ.50 పెంచేసింది. సిలిండర్ ధర పెంచి మహిళలకు ప్రధాని మోదీ కానుకగా ఇచ్చేశారు' అని ట్విట్టర్ వేదికగా స్పందించారు. కేంద్రం వంటగ్యాస్ రేట్లు పెంచడాన్ని నిరసిస్తూ మహిళా కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.గాంధీభవన్ మెట్రో స్టేషన్ వద్ద కేంద్రం దిష్టిబొమ్మను మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. నరేంద్ర మోదీ డౌన్డౌన్ అంటూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై భారం మోగుతున్నాయంటూ విమర్శించారు.హైదరాబాద్ కు వచ్చి తెలంగాణ ప్రజలకు మోడీ గ్యాస్ రేట్లు గిఫ్ట్ గా ఇచ్చాడంటూ విమర్శించారు. కాగా కాంగ్రెస్ నిరసనలను బీజేపీ మహిళా మోర్చా తిప్పుకొట్టింది. కాంగ్రెస్ కు పోటీగా వారు ఆందోళన చేశారు.కాంగ్రెస్ డౌన్ డౌన్ సోనియాగాంధీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.పోటాపోటీ నినాదాలతోగాంధీ భవన్ మెట్రో స్టేషన్ ఏరియా దద్దరిల్లిపోయింది.మహిళా కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి తరలించారు.

# తెలంగాణలో సాఫ్రాన్ గ్రూప్ పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..



ఎంఆర్‌ఓ ప్రపంచంలోనే పెద్దది అని తెలిపారు. ప్రపంచ స్థాయి సంస్థ భారత్‌లో ఏర్పాటు చేసే మొదటి ఇంజిన్ ఎంఆర్‌ఓ అని పేర్కొన్నారు. ఎంఆర్‌ఓ, ఇంజిన్ టెస్ట్ సెల్ పెట్టుబడి దాదాపు రూ. 1,200 కోట్లు అని తెలిపారు. 800 నుంచి 1000 మంది వరకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఏరోస్పేస్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్ మారబోతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## విద్యార్థులకు పట్టెడన్నం కూడా కరువే

మొదటిపేజీ తరువాయి..

ఫైర్ అయ్యారు. నువ్వు ఎల్లపెద్దా అన్న బంగారు తెలంగాణ ఇదేనా.. చిన్నపిల్లలను కూడా గోస పెడ్తున్న నీ తీరు సాలు దొర..మంచి భోజనం కూడా పెట్టలేని నీ పాలనకు సెలవు దొర అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. కాగా నిర్మల్ జిల్లా భైంసాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పురుగుల అన్నం వండుతుండడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడ్డారు. అన్నం తినక పస్తులు ఉండడంతో అస్వస్థతకు గురయ్యారు. దీంతో విద్యార్థుల పేరెంట్స్ పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. అయితే ఈ ఘటనపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. నిర్మల్ కలెక్టర్ ముషారఫ్ అలీకి ఫోన్ చేసి ఆరా తీశారు. నివేదిక ఇవ్వాలని విద్యా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇక ఇటువంటి ఘటనలు మరోసారి పునారవృతం కాకుండా చర్యలు తీసుకుంటామని డీఈవో తెలిపారు.

# బీజేపీ వ్యూహం

మొదటిపేజీ తరువాయి..

జసామాజిక సేవలో ఆయన సేవ అమోఘమని కొనియాడారు. ధర్మస్థల ఆలయాన్ని సందర్శించే అవకాశం లభించినప్పుడు తాను స్వయంగా విద్య, సంస్కృతి, ఆరోగ్య రంగాల్లో వీరేంద్ర హెగ్గడే చేస్తున్న విశేష కృషిని చూశానని పేర్కొన్నారు. పార్లమెంటరీ కార్యాకలాపాలకు ఆయన మరింత వన్నె తెస్తారని అన్నారు. చివరగా దర్శక-రచయిత కేవీ విజయేంద్ర ప్రసాద్ (ప్రముఖ సినీ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తండ్రి) గురించి ట్వీట్ చేశారు. కొన్ని దశాబ్దాలుగా సృజనాత్మకతకు నిలయమైన సినీ రంగంలో ఉన్నారని, భారతదేశ ఘనమైన సంస్కృతీ-సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రతిబింబించేలా ఆయన రచనలు చేశారని కొనియాడారు. ఈ నలుగురూ రాజ్యసభ సభ్యులుగా నామినేట్ అయిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు.ఉపరాష్ట్రపతిగా దక్షిణాదికి చెందిన ఎం. వెంకయ్య నాయుడు పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో రాజ్యసభకు నామినేట్ చేసిన నలుగురూ నాలుగు వేర్వేరు రాష్ట్రాలకు చెందిన దక్షిణాదివారే కావడం విశేషం. నాలుగు ప్రధాన భాషా సమూహాల నుంచి ఒక్కొక్కరిని బీజేపీ నాయకత్వం ఎంపిక చేసినట్టు స్పష్టమవుతోంది. పరుగుల రాణి పీటీ ఉష కేరళకు చెందినవారు (మలయాళీ) కాగా, ప్రఖ్యాత సంగీత దర్శకులు ఇళయరాజా తమిళనాడుకు చెందినవారు. వీరేంద్ర హెగ్గడే కర్నాటకకు చెందినవారు కాగా, విజయేంద్ర ప్రసాద్ తెలుగువారు. రాజ్యసభ నామినేటెడ్ పదవుల్లో వివిధ రంగాల్లో విశేష సేవ చేసినవారిని నియమిస్తుంటారు. ఈ నలుగురి ఎంపిక చాలా వ్యూహాత్మకంగా జరిగినట్టుగా అర్థమవుతోంది. బీజేపీ తదుపరి లక్ష్యం దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించడమే అన్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే కర్నాటకలో అధికారంలో ఉన్న కమలదళం, పక్కనే ఉన్న తెలంగాణపై దృష్టి కేంద్రీకరించినట్టు ఈమధ్య చోటుచేసుకున్న పరిణామాలను గమనిస్తే ఇట్టే అర్థమవుతుంది. వీటితో పాటు ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో పట్టు సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్న కమలనాథులు, ఆయా భాషా సమూహాలను ఆకట్టుకునే క్రమంలో అందరికీ సుపరిచితులైన సినీ, క్రీడా, ధార్మిక రంగ ప్రముఖులను ఎంపిక చేసింది. బీజేపీ అంటే ఉత్తర భారత రాజకీయ పార్టీ అన్న ముద్రను చెరిపేసుకునే క్రమంలో ఇలాంటి నిర్ణయాలు ఉపయోగపడతాయని బీజేపీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. దక్షిణాది రాష్ట్రాలకు నిధులు, ప్రాజెక్టుల కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న సమయంలో బీజేపీ నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం దక్షిణాది ప్రజల భావోద్వేగాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్నదే అని తెలుస్తోంది

## రాష్ట్రంలో 4లక్షల 80 వేల పెన్షన్ల దరఖాస్తులు పెండింగ్

యాదాద్రి భువనగిరి,జూలై6: దళితబంధు ఎన్నికల వరకేనని, ఆ తర్వాత అసలు ఈ పథకాన్ని కొనసాగించలేరని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దళితబంధు పథకానికి అమెరికా బడ్జెట్ కూడా సరిపోదని చెప్పారు. రాష్ట్రంలో 4లక్షల 80 వేల పెన్షన్ల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. బొమ్మల రామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహంతో పాటు మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. ఆ తర్వాత వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అహ్మదాబాద్ ను ఆదానిబాద్‌గా చేసుకో అంటున్న మంత్రి కేటీఆర్ తెలంగాణలో చేస్తుంది అదేకదా అని ప్రశ్నించారు. ఒరిస్సాలోని నైని కోల్ మైన్ ను కేంద్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి అప్పగిస్తే 20 వేల కోట్లు ఉన్న కాంట్రాక్టు 60 వేల కోట్లకు పెంచింది కేసీఆర్, కేటీఆర్ అని ఆయన ఆరోపించారు. రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా హైదరాబాద్ వస్తే ప్రభుత్వ ధనం 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి హోర్డింగ్స్ ఏర్పాటు చేశారని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఒక ఉద్యోగం రాలేదు, వృద్ధులకు పెన్షన్ ఇవ్వలేదు, నీవు తొమ్మిదేళ్లలో ఊరికి 9 ఇళ్లు అయినా కట్టావా ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 4 లక్షల 80 వేల పెన్షన్ల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని ఆయన చెప్పారు.

# సంక్షోభంలో బ్రిటన్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

ఈ ప్రకటన వెలువడిన కాసేపటికే రవాణా శాఖ సహాయ మంత్రి లారా ట్రాట్ కూడా తన పదవి నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించారు. బోరిస్ ప్రభుత్వం మీద తనకు విశ్వాసం పోయిందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు లారా తెలిపారు. భారత మూలాలున్న ఆర్థిక మంత్రి రిషి సునక్ (42)తో పాటు పాక్ మూలాలున్న ఆరోగ్య శాఖ మంత్రి సాజిద్ జావిద్ ఇప్పటికే రాజీనామా చేశారు. బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ ఇటీవల అనేక వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. కరోనా సమయంలో అధికార నివాసంలో పార్టీ చేసుకున్నందుకు ఆయనపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. పార్టీలో కూడా బోరిస్ జాన్సన్ కు మద్దతు నానాటికీ తగ్గిపోతూ వస్తోంది. ఇటీవలి బలపరీక్షలో జాన్సన్ బొటాబొటిగా బయటపడ్డారు. ఆ తర్వాత ప్రభుత్వ డిప్యూటీ చీఫ్ విప్ క్రిస్ పించర్ వివాదం కూడా బోరిస్ మెడకు చుట్టుకుంది. 2019లో ప్రధాని జాన్సన్... క్రిస్ పించర్‌ను ప్రభుత్వ డిప్యూటీ చీఫ్ విప్‌గా నియమించారు. అప్పటికే అతని నడవడికకు సంబంధించి పలు ఆరోపణలున్నాయి. ఆ విషయాన్ని ప్రభుత్వాధికారులు చెప్పినా జాన్సన్ పట్టించుకోకుండా క్రిస్ పించర్‌ను కీలకమైన పదవిలో కూర్చోబెట్టారు. ఇటీవల ఒక క్లబ్‌లో తాగిన మత్తులో క్రిస్ పించర్ ఇద్దరు పురుషుల పట్ల అమర్యాదగా ప్రవర్తించడం తీవ్ర వివాదానికి దారి తీసింది. అయితే అతను ఇలాంటి వాడని తనకు తెలియదని ప్రధాని బోరిస్ తన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. కానీ, పించర్ గురించి తాము ముందే నివేదించామని మాజీ అధికారి ఒకరు చెప్పడంతో బోరిస్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. దీంతో బోరిస్‌పై తమకు విశ్వాసం లేదంటూ రిషి సునాక్, జావిద్ నిన్న మంత్రి పదవుల నుంచి తప్పుకొన్నారు. ప్రధాని కూడా వైదొలగాలని డిమాండ్ చేశారు. తాజాగా మరో ఇద్దరు మంత్రులు రాజీనామా చేయడంతో బోరిస్ జాన్సన్ ప్రభుత్వం సంక్షోభంలో కూరుకుపోయింది.

# నేటితో ముగియనున్న నఖ్వీ పదవీకాలం

మొదటిపేజీ తరువాయి..

గురువారంతో ముగియనుంది. అయితే త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో ఎన్డీఏ తరఫున నఖ్వీ పేరును ప్రతిపాదించలేదు. ప్రస్తుత కేంద్రమంత్రుల్లో నఖ్వీ, రాజ్ నాథ్ సింగ్ మాత్రమే అటల్ బిహారీ వాజ్ పేయితో పాటు మోడీ కేబినెట్‌లో సభ్యులుగా ఉన్నారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో మైనార్టీ నేతకు ఉపరాష్ట్రపతి పదవి కట్టబెట్టాలని ఎన్డీఏ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండో అతిపెద్ద రాజ్యాంగ పదవికి ముస్లింను ఎంపిక చేయాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పదవీకాలం ఆగస్టు 10తో ముగియనుంది. వైస్ ప్రెసిడెంట్ ఎలక్షన్ కు సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల కాగా.. జులై 19 వరకు నామినేషన్ వేసేందుకు గడువు ఉంది. నఖ్వీతో పాటు కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్ర మాజీ మంత్రి నజ్మా హెప్తుల్లా, పంజాబ్ మాజీ సీఎం అమరీందర్ సింగ్ పేర్లు సైతం ఉపరాష్ట్రపతి రేసులో వినిపిస్తున్నాయి. కేంద్రం తదుపరి క్యాబినెట్ సమావేశానికి ఒక రోజు ముందు, ఎంపిలుగా పదవీకాలం రెండు రోజుల్లో ముగుస్తున్న ఇద్దరు కేంద్ర మంత్రులకు ఇది చివరి సమావేశం అవుతుంది. కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ (బిజెపి), కేంద్ర ఉక్కు శాఖ మంత్రి రామచంద్ర ప్రసాద్ సింగ్ (జెడియు) ఇద్దరూ రాజ్యసభ పదవీకాలాన్ని జూలై 7న ముగియనుంది. బిజెపి, జెడియు పార్టీలు వారిని మళ్లీ రాజ్యసభకు పంపలేదు. జులై 7తో పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లో ఎంపిలుగా ఎన్నిక కాకపోతే మంత్రులిద్దరూ కేబినెట్ సీట్లు కోల్పోతారు.




ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీని బిజెపి మళ్లీ నామినేట్ చేయలేదు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు నమ్మకస్తుడు, జెడియులో నెంబర్ 2గా ఉన్న రామచంద్ర ప్రసాద్ సింగ్‌ను, కొన్ని కారణాలతో ఈసారి రాజ్యసభకు పంపటం లేదు. మంత్రులు ఎంపిలుగా లేనప్పుడు కూడా ఆరు నెలల పాటు కొనసాగవచ్చు, కానీ అలా సాధారణంగా జరగదు. అయితే, క్యాబినెట్ అపాయింట్‌మెంట్ తర్వాత మంత్రులను ఎంపిలుగా చేసిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. ఇద్దరు మంత్రుల భవితవ్యంపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా లేదంటే, ఏదైనా రాష్ట్రానికి, కేంద్ర పాలిత ప్రాంతానికి గవర్నర్, లెఫ్టినెంట్ గవర్నర్‌గా పంపుతారని ఉహాగానాలు వినిపిస్తున్నాయి. రామచంద్ర ప్రసాద్ సింగ్ త్వరలో బిజెపిలో అధికారికంగా చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రపతి నామినేషన్ తరువాత భర్తీ చేయాల్సిన ఏడు రాజ్యసభ స్థానాలు ఇంకా ఖాళీగానే ఉన్నాయి. ఇద్దరు ఎంపిలు మంత్రులుగా కొనసాగుతారా? లేక రాష్ట్రపతి సిఫారసు మేరకు రాజ్యసభకు పంపబడతారా అనేది ఇప్పటికీ అస్పష్టంగా ఉంది.

## రాష్ట్రంలో బాగా పెరిగిపోతున్న

# భూ సమస్యలు

మొదటిపేజీ తరువాయి..

మొదటిపేజీ తరువాయి..

చేయాలని వీహెచ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భూ సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎస్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రెవెన్యూ రికార్డులను సవరించాలని డిమాండ్ చేశారు. భూసమస్యలతో రైతులు చనిపోతున్నారని.. హత్యలు కూడా జరుగుతున్నాయని కోదండరెడ్డి తెలిపారు. అబ్దుల్లాపూర్‌మెట్ ఎమ్మార్వో చనిపోవడానికి భూ సమస్యలే కారణమన్నారు. అసైన్డ్ భూములను అడ్డగోలుగా గుంజుకుంటున్నారన్న ఆయన... వాటిని వెంచర్లుగా వేసుకుని అధికార పార్టీ నేతలు కోట్లు సంపాదిస్తున్నారని కోదండ రెడ్డి ఆరోపించారు. భూస్వాములను కేసీఆర్ తయారుచేస్తున్నారు. ఐకియా కంపెనీకి 19 ఎకరాల భూమిని అతి తక్కువ ధరకు కట్టబెట్టారని మండిపడ్డారు. ఎకరా రూ. 50కోట్లు పలికే 15 ఎకరాల భూమిని ఎలాంటి టెండర్లు లేకుండానే ఐకియాకు కట్టబెట్టారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు జాగా లేదంటున్న కేటీఆర్.. ఐకియాకు ఇచ్చిన భూమిలో వాటిన నిర్మించొచ్చు కదా అని రేవంత్ సూచించారు.

ఇప్పటికే కేసీఆర్ కుటుంబం రూ. లక్ష కోట్లు దోచుకుంది ధరణి పోర్టల్‌కు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అని అన్నారు. మేం ప్రశ్నిస్తున్నందుకే..ధరణిపై కేసీఆర్ సమీక్షిస్తున్నారు. ధరణి పోర్టల్ భూ సమస్యలకు సంబంధించి లక్షకు పైగా




ప్రభుత్వంపై రైతులు పోరాడితే మేము అండగా ఉంటామని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క స్పష్టం చేశారు. ఎక్కడ భూములున్నా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పోడు రైతులపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ భూములు పంచితే.. తెరాస లాక్కుంటోందని సీతక్క ధ్వజమెత్తారు. భూముల విలువ పెంపు పేరుతో దందా చేస్తున్న సీఎం కేసీఆర్.. దున్నేవాడికి భూమి లేకుండా చేస్తున్నాడని ఎమ్మెల్యే సీతక్క ఆరోపించారు. ఫార్మా సిటీ పేరుతో అడ్డగోలుగా భూములను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడ ఖాళీ భూములు కనిపించినా వాటిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫారెస్ట్ అధికారులు సైతం భూములు లాక్కుంటూ.. పోడు రైతులపై దాడులు చేస్తున్నారని సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి కారణంగా మహబూబాబాద్ జిల్లా నారాయణపూర్‌లో 1800 ఎకరాలు ఆగమయ్యాయని సీతక్క ఆరోపించారు. భూమి అంటే తరతరాలుగా వచ్చే ఆధారమని, కేసీఆర్ ప్రభుత్వం దాన్ని దూరం చేస్తోందని వాపోయారు. కాంగ్రెస్ భూములు పంచితే.. టీఆర్ఎస్ గుంజుకుని ప్రైవేటు కంపెనీలకు పంచుతోందని సీతక్క విమర్శించారు. నిన్న మొన్నటి వరకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు ఇప్పుడు టీఆర్ఎస్ నేతల పేర్లకు మారుతున్నాయని మండిపడ్డారు. భూ వివాదాలకు కారణమైన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధరణిని అట్టహాసంగా ప్రారంభించిన లక్ష్మాపూర్ గ్రామంలో చాలా భూములు ధరణిలో లేవన్నారు. ఇబ్రహీంపట్నం కాల్పుల ఘటనకు 'ధరణి' పోర్టలే కారణమన్నారు.

ప్రభుత్వమే భూ కబ్జాలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం భూ కబ్జాలకు పాల్పడుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు, గిరిజనులకు ఇచ్చిన భూమిని టీఆర్ఎస్ లాక్కుంటుంది. హరితహారం పేరు మీద గిరిజనుల భూమిని లాక్కుంటున్నారు. నష్టపరిహారం అడిగిన భూ నిర్వాసితులను అరెస్ట్ చేసి జైల్లో పెడుతున్నారు. ఫ్యాక్టరీల పేరు మీద నయా ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయని రేవంత్ పేర్కొన్నారు. భూముల కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం దారుణాలు చేస్తోందని ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భూ యజమానులను కేసీఆర్ సర్కార్ జైల్లో పెట్టిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ లో భూ సమస్యలు పెరిగిపోయాయని తెలిపారు. ధరణి వచ్చాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధరణిలో వారసత్వ భూములు గల్లంతయ్యాయని పేర్కొన్నారు. ఓటేసిన పాపానికి ప్రభుత్వమే తమ భూములను.. కొల్లగొడుతోందని బాధితులు రోదిస్తున్నా రని చెప్పారు. ఓఆర్ఆర్, ప్రాజెక్టులు, ఫార్మాసిటీలు, ట్రిపుల్ ఆర్ పేరుతో కొల్లగొడుతున్నారని దుయ్య బట్టారు. ధరణి లోపాల కారణంగా హత్యలు పెరుగుతున్నాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులు కన్న బిడ్డల్లా చూసుకునే భూములను కేసీఆర్ సర్కారు అన్యాయంగా గుంజుకుంటోందని ఆరోపించారు. పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను సైతం వివిధ కారణాలు చెప్పి ప్రభుత్వం వెనక్కి తీసుకుంటోందని మండిపడ్డారు. తరతరాలుగా వస్తున్న భూముల్ని సర్కారే స్వయంగా లాక్కోవడం సిగ్గుచేటని రేవంత్ విమర్శించారు. ధరణి అద్భుత మని, సర్వరోగ నివారిణి అని కేసీఆర్ చెప్పిన మాటల్నీ అబద్దాలని ప్రస్తుత పరిస్థితిని చూస్తే అర్థమవుతోందని అన్నారు. ధరణి రికార్డుల్లో అసలు యజమాని పేరు కాకుండా ఎవరెవరి పేర్లు ఉంటున్నాయని, లేదంటే సర్కారు భూమి అని చూపిస్తోందని వాపోయారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలని కాంగ్రెస్ 25లక్షల ఎకరాల భూములు పంచితే.. కేసీఆర్ జఅధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 30 లక్షల ఎకరాలు మాయమయ్యాయని రేవంత్ ఆరోపించారు. ముఖ్యమంత్రి తీరుతో 5 లక్షల ఎకరాల పోడు భూములు కూడా ఆగమవుతున్నాయని అన్నారు. గౌరెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా రైతులకు బేడీలు వేసిన ఘనత టీఆర్ఎస్ సర్కారుకే చెల్లిందని విమర్శించారు. పేదల భూములు గుంజుకునేందుకే కేసీఆర్‌ను ప్రజలు సీఎం కుర్చీలో కూర్చోబెట్టారా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఐటీ కంపెనీలు ఎవరికి ఉద్యోగాలు ఇస్తున్నాయో తెలియకపోయినా కేసీఆర్ సర్కారు మాత్రం అడ్డగోలుగా వాటికి భూములు కేటాయిస్తోందని రేవంత్ విమర్శించారు.



# నిజామాబాద్‌లోలో ఉగ్రవాదుల లింకులు

### పీఎఫ్ఐ ట్రైనర్ ఖాదర్ అరెస్టు

### కరాటే పేరుతో మతపరమైన దాడులకు శిక్షణ

### పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా పేరుతో సంస్థ

### అందరినీ అరెస్ట్ చేస్తామన్న నిజామాబాద్ సీపీ నాగరాజు

నిజామాబాద్,జూలై6: జిల్లాలో ఉగ్రవాదుల లింకులు ఉన్నాయనే విషయం కలకలం రేపుతోంది. నిషేధిత సిమీ అనుబంధ సంస్థ అయిన పీఎఫ్ఐ ట్రైనర్ ఖాదర్ ను పోలీసులు అరెస్టు చేశారు. ట్రైనింగ్ పేరిట పీఎఫ్ఐ మత ఘర్షణల కుట్రకు తెరలేపిందని పోలీసులు నిర్ధారించారు. నిజామాబాద్‌లోని ఆటోనగర్ లో ఓ ఇంట్లో ఉగ్ర శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో బుధవారం ఆ ఇంటిపై దాడి చేసి ట్రైనింగ్ ను భగ్నం చేశారు. శిక్షణలో జగిత్యాల, హైదరాబాద్, కర్నూలు, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన యువకులున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇంట్లో మారణాయుధాలు, నిషేధిత సాహిత్యం, నోట్ బుక్స్ లను స్వాధీనం చేసుకున్నారు. మత ఘర్షణలు జరిగిన సమయంలో ఎలా వ్యవహరించాలి, భౌతిక దాడులు ఎలా చేయాలనే దానిపై శిక్షణనిస్తున్నారని పోలీసుల విచారణలో తేలింది. జిల్లాలో పీఎఫ్ఐ ఎక్కడెక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తుందనే దానిపై ఆరా తీస్తున్నారు. ఖాదర్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అతడిని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుస్తామన్నారు. యువత ఆసక్తి చూపవద్దని, సంయమనం పాటించాలని సూచించారు. గత సంవత్సరం బోధన్‌లో ఒకే అడ్రస్ పై బంగ్లాదేశీయులకు 72 పాస్ పోర్టులు జారీ అయిన సంగతి తెలిసిందే. గతంలో బోధన్ లో ఉగ్ర కదలికలు వెలుగు చూశాయి. సౌదీలో ఉన్న సమయంలో ఆ వ్యక్తి కదలికలపై నిఘా పెట్టారు. ఉగ్రవాదులతో లింకులున్నాయని అతడిని అదుపులోకి తీసుకున్నారు.

కరాటే శిక్షణ పేరుతో మతపరమైన దాడులకు పాల్పడేలా అబ్దుల్ ఖాదర్ అమాయక యువకులకు శిక్షణ ఇచ్చారని నిజామాబాద్ సీపీ కేఆర్ నాగరాజు తెలిపారు. జిల్లాలో నిషేధిత సీమీ అనుబంధ సంస్థ పీఎఫ్ఐ ట్రైనర్ అబ్దుల్ ఖాదర్ అరెస్ట్‌పై సీపీ కేఆర్ నాగరాజు స్పందించారు. నిజమాబాద్‌లో 200 మందికి పైగా ఖాదర్ శిక్షణ ఇచ్చినట్లు సమాచారం ఉందన్నారు. అన్ని రకాల ఆధారాలతో మిగతా వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని సీపీ తెలిపారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా పేరుతో శిక్షణ పొందిన వారిపై నిఘా పెట్టినట్లు చెప్పారు. పి.ఎఫ్.ఐ.పై ఇతర రాష్ట్రాల్లో నిషేధం ఉందని... నిషేధిత సిమి నుంచి బయటకు వచ్చిన వ్యక్తులు పి.ఎఫ్.ఐ. ఏర్పాటు చేశారని అన్నారు. అమాయక ముస్లిం యువకులు.. పి.ఎఫ్.ఐ. ప్రభావానికి లోనుకావొద్దని పోలీస్ కమిషనర్ నాగరాజు సూచించారు. కాగా... జిల్లాలో ఉగ్ర లింకుల కలకలం రేగింది. నిషేధిత సీమీ అనుబంధ సంస్థ పీఎఫ్ఐ ట్రైనర్ ఖాదర్ అరెస్ట్‌తో కుట్ర బయటపడింది. పీఎఫ్ఐ ట్రైనింగ్ పేరుతో మత ఘర్షణలకు కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు.

## సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ ఆధ్వర్యంలో
# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

### లక్ష్మీ గణేష్ మందిరంలో అర్చనలు

**జగిత్యాల జులై 06 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో16 మంది నిరుపేదలకు వస్త్రాలు,



గొడుగులు పంపిణీ చేశారు. అనంతరం గణేష్ నగర్ లోని లక్ష్మీ గణేష్ మందిరంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేరిట ప్రత్యేక అర్చనలు చేయించారు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, సీనియర్ సిటిజెన్స్ గౌరవ అధ్యక్షుడు, ఆలయ ధర్మకర్త జీ ఆర్. దేశాయ్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెల్మల ప్రకాష్ రావు, నాయకులు పి.సతీష్ రాజు, పూసాల అశోక్ రావు, యాంసాని హన్మాండ్లు, రైతు బంధు సమితి పెగడపల్లి మండల అధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, టీ బీసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బందారి విజయ్, కూసరి అనిల్ కుమార్, పంబాల రాం కుమార్, పుప్పాల కిషోర్ కుమార్, లైసెట్టి వెంకట్, కస్తూర శ్రీమంజరి, టీ బీసీ జేఏసీ, టీ పెన్షనర్స్, టీ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన డీసీసీ అధ్యక్షులు అడ్లూరి



**గొల్లపల్లి జులై 06 (ప్రజామంటలు):** బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించిన జగిత్యాల డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. గొల్లపెల్లి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. తదుపరి బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి ఉప ప్రధానిగా మరియు 30 సంవత్సరాలుగా శాసనసభ సభ్యులుగా చేసిన సేవలకు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి భీంరాజ్ పల్లి సర్పంచ్ రెవెళ్ల సత్యనారాయణ గౌడ్, సినియర్ నాయకులు భీమా సంతోష్, గ్రామశాఖ అధ్యక్షుడు నేరేళ్ల మహేష్, చెవులమద్ది శ్రీనివాస్, జేరిపోతుల కొమురయ్య, చెవులమద్ది గంగాధర్, చిర్ర దిలీప్, రామడుగు తిరుపతి, జేరిపోతుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు, చెట్లు నాటిన జడ్పీటీసీ అశ్విని

**రాయికల్ జులై 06 (ప్రజామంటలు):** జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్



కుమార్ జన్మదిన సందర్భంగా రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో చెట్లు నాటి శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ అశ్విని జాదవ్. అలాగే విద్యార్థులకు చాక్లెట్ లు పంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ స్వప్న, మండల యువ అధ్యక్షులు వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వరల్డ్ జూనోసిస్ డే సందర్బంగా పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్

**జగిత్యాల జూలై 06 (ప్రజామంటలు):** ప్రపంచ జునోసెస్ డే సందర్భంగా వెటర్నరి




హాస్పిటల్ లో నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్, కలెక్టర్ గుగులోత్ రవి. చైర్పర్సన్ మాట్లాడుతూ.... జంతు ప్రేమికులకు వరల్డ్ జూనోసిస్ డే శుభాకాంక్షలు అన్నారు. జంతువులకు కచ్చితంగా వ్యాక్సిన్ వెయించాలి దాని వలన ర్యాబిస్ అనే వ్యాధిని నివారించవచ్చు. అలాగే పట్టణంలో తిరిగే కుక్కలకు వాటి సంరక్షన కేంద్రం ఎనిమల్ సెంటర్ ని మున్సిపల్ పక్షాన టీఆర్ నగర్ లో త్వరలో ఏర్పాటు చేస్తామని తెలుపారు. కార్యక్రమంలో కమిషనర్ స్వరూప రాణి, జిల్లా వైద్యాధికారి డా. శ్రీధర్, డివిఎ హెచ్ఓ డా. మనోహర్, డా నరేష్, అసిస్టెంట్ డైరెక్టర్ డా. మదన్ మోహన్, డా బద్ధం రాజేందర్, డా వేణు గోపాల్, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, కౌన్సిలర్స్, జంతు ప్రేమికులు , సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ 60 వ జన్మదిన వేడుకలు

**జగిత్యాల జూలై 06 (ప్రజామంటలు):** శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ 60 వ జన్మదిన సందర్భం గా బుధవారం జడ్పీ క్యాంప్ కార్యాల యం లో జడ్పీ చైర్పర్సన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలి యజేసిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. వారితో పాటు అర్బన్ జెడ్పీటీసీ



మహేష్ రూరల్ ఎంపీపీ పాలెపు రాజేంద్ర ప్రసాద్, ఫ్యాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, రైతు బంధు కన్వీనర్లు నక్క రవీందర్ రెడ్డి, జుంబర్తి శంకర్ అర్బన్ మరియు రూరల్ మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు యువకులు, కార్యకర్తలు, అభిమానులు తదితులున్నారు.

## నిరుపేదలకు సేవ చేయడానికి
# లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

**రాయికల్ జులై 06 (ప్రజామంటలు):** నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ హనుమండ్ల రాజారెడ్డి అన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ 9వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ లు హనుమండ్ల రాజారెడ్డి, నడిపెల్లి వెంకటేశ్వర్ రావు హాజరై 2022-23 సంవత్సర నూతన అధ్యక్షులుగా ఎద్దండి దివాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి రంజీత్, కోశాధికారి కడకుంట్ల నరేష్, ఉపాధ్యక్షులు మచ్చ శేఖర్, శ్రీనివాస్, జీఎస్టీ కోఆర్డినేటర్లు కట్ల నర్సయ్య, మోసారపు శ్రీకాంత్, పారిపెల్లి శివ ప్రసాద్, ఎల్ సీఐఎఫ్ దాసరి గంగాధర్, మెంబర్షిప్ చైర్మన్ గా కొయ్యేడి మహిపాల్, కట్కం కళ్యాణ్ లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... గత సంవత్సరం నిరుపేదల కోసం 137 సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు.శుద్ధ నీటి కేంద్రం,బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు, మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన, ఆరోగ్యం, నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు ఎద్దండి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.... క్లబ్ సభ్యుల సహకారంతో రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను



చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, ఎస్ఐ కిరణ్ కుమార్, ఎల్ సి ఐఎఫ్ కోఆర్డినేటర్ గుంటుక చంద్రప్రకాశ్, చాప కిషోర్, జోన్ చైర్పర్సన్ రమాకాంత్, మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్, డీసీలు బత్తిని భూమయ్య, కాటిపెల్లి రాంరెడ్డి, కౌన్సిలర్లు లయన్ మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్, మ్యాకల అనురాధ, మహేందర్, మహేష్, సాయికుమార్, క్లబ్ సభ్యులు చౌదారపు లక్ష్మీనారాయణ, వాసం స్వామి, గంప ఆనందం,వాసం ప్రసాద్, బొడగం అంజిరెడ్డి, బొమ్మకంటి నవీన్, రాజు, ఆంజనేయులు, జక్కుల చంద్రశేఖర్, ఆదిరెడ్డి, అనీల్, జగన్, ప్రవీణ్, వేణు, నాగభూషణం, శ్రీనివాస్, రామ్ ప్రసాద్, సుదర్శన్, మురళి, వెంకట్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులను రూపొందించిన రైటర్ అంబేద్కర్

### ఆహక్కులు చట్టరూపం దాల్చేలా పోరాడిన ఫైటర్ బాబు జగ్జీవన్ రామ్

రాజకీయ దురందరుడు, పరిపాలన దక్షకుడు, దళిత జనోద్ధరకుడు, భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం, రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా రాజ్యాంగంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చట్టాలను రూప కల్పన చేసి హక్కులు అందించడంలో చేసిన తోడ్పాటు, కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, కమ్యూనికేషన్, తపాల, రైల్వే, రక్షణ శాఖ మంత్రిగా చేసిన కృషి, బడుగుల హక్కుల కోసం చట్టసభల్లో పోరాడిన విధానం, ఆయన ద్వారా పొందిన మేలు మరచిపోలేనిది! అతి చిన్న వయసులో ఎం.ఎల్.ఎ, మంత్రిగా, 50 ఏండ్లు గొప్ప పార్లమెంటేరియన్ గా, 30 ఏండ్లు కేంద్ర మంత్రిగా, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలకు బాధ్యతలు నిర్వర్తిస్తూ ఓటమి ఎరగని మహానేతగా ప్రపంచ రికార్డ్ పొందిన వ్యక్తి, హరిత విప్లవ సృష్టికర్త, యుద్ధ రంగ వ్యూహకర్త, కార్మిక సంక్షేమ చట్టాల రూపకర్త, సామాజిక సంస్కరణ ఉద్యమాల ముందడుగు, సమతావాది, సంఘ సంస్కర్త, బాబాసాహెబ్ సమకాలీకుడు,దళిత, పీడిత వర్గాలకు మార్గదర్శుడు డా,, బాబు జగజీవన్ రామ్. స్వతంత్ర



సమరయోధుడిగా, రాజ్యాంగ రచన కమిటీ సభ్యునిగా దేశ పునర్నిర్మాణం కోసం, నవ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించిన బాబు జగ్జీవన్ రామ్ గారిని స్మరిస్తూ ఆయన 36వ వర్ధంతి సందర్భంగా నివాళ్ళు అర్పిస్తూ భారత ప్రభుత్వం స్పందించి తనకు భారతరత్న ప్రకటించి గౌరవించాలని డిమాండ్ చేస్తున్నాం.! అందుకే ఓమహనీయుడా అందుకో మామాదిగ విద్యార్థి ఉద్యమ జోహార్లు..! మహాజన ఉద్యమ జేజేలు..! రాగల్ల ఉపేందర్ మాదిగ ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి

# ప్రభుత్వం అర్చక, ఆగమ పరీక్షలు నిర్వహించాలి

### సంక్షేమ పథకాలకు రూపకల్పన చేయాలి

**జనగామ జూలై 06 (ప్రజామంటలు):** పండితులకు గుర్తింపు కార్డు, నెలవారి జీవన భృతి, ఆరోగ్య భీమ. మొదలైన సంక్షేమ పథకాలకు రూపకల్పన చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కి లేఖ ద్వారా కోరిక జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, సర్వోన్నత్ భారతీయ సంవిధాన్ అధ్యక్షుడు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ కోరారు. బుధవారం జనగామ లో ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర పండితుల సంక్షేమాన్ని కోరుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అర్చక, ఆగమ పరీక్షలు నిర్వహించేందుకు సుముఖత చూపలేదని వాపోయారు. పండితుల అభివృద్ధి పట్ల, వారి కుటుంబ సంక్షేమం పట్ల దేవాదాయ శాఖ ఎలాంటి పథకాలను తీసుకువచ్చే ఇప్రయత్నం చేయడం లేదన్నారు. దళిత, గిరిజన, బహుజన, గ్రామీణ తెగలకు సంబంధించిన కులాల్లోని అనేకమంది పౌరోహిత, వైదిక సంబంధిత వృత్తుల్లో జీవిస్తున్నారని వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని పలు అంశాలతో కూడిన లేఖను పలు అంతర్జాల, సామాజిక మాధ్యమాల ద్వారా రాష్ట్ర మంత్రిని కోరుతూ..వెంటనే అర్చక, వర, ప్రవర, ఆగమ, శాస్త్ర పరీక్షలు నిర్వహించాలి.అర్చక, పౌరోహిత, ఆగమశాస్త్ర పండితులకు ప్రభుత్వం గుర్తింపు కార్డు మంజూరు చేయాలి.నెలవారి జీవన భృతి అందించి ఆర్థిక భరోసా కల్పించాలి. పండిత కుటుంబాలకు ఆరోగ్య భీమ పథకం ప్రవేశపెట్టాలి. అర్హులైన నిరుపేద పండితులకు డబల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేయాలి. విద్యావంతులైన అన్ని సామాజిక వర్గాల పండితులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ



పరిధిలోని దేవస్థానాలలో అర్చక అవకాశాలు కల్పించాలి ప్రభుత్వాన్ని కోరారు. పండితులను వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని. సనాతన ధర్మాన్ని, వైదిక సాంప్రదాయాన్ని, ఋషిపరంపరాగతమైన ప్రాచీన సంస్కృతిని, శృతి స్మృతి పురాణేతిహాసాది శాస్త్రాలను కాపాడటంలో సమాజాన్ని ధర్మ మార్గంలో నడపడంలో పౌరోహితుల కృషిని, వారి త్యాగాన్ని గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. కనుక వెంటనే ప్రభుత్వం స్పందించి అర్చక, వర, ప్రవర, ఆగమ, పండిత పరీక్షలు నిర్వహించాలని, సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి వారి కుటుంబ అభ్యున్నతికి కృషిచేయాలని మోహన్ కృష్ణ భార్గవ కోరారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రమాదం

### మెదడు లోని సగ భాగం తొలగింపు

### సహాయం కోసం ఎదురుచూపు

**గొల్లపల్లి జులై 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలోని తోకల బాలయ్య లక్ష్మి కి ఇద్దరు



సంతానం ఒక్క కూతురు ఒక్క కుమారుడు శ్రీ పాల్ యాదవ్ కు రెండు సంవత్సరాల క్రితం వివాహ వేడుకలకు హాజరై తిరిగి తన ఇంటికి ప్రయాణమైన సమయంలో మార్గమధ్యలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రమాదం జరిగినది. వైద్య చికిత్స కోసం హాస్పిటల్ కి తరలించగా తలకు బలమైన గాయం తగలడం వలన వైద్యులు శాస్త్ర చికిత్స చేసి మెదడు లోని సగ భాగాన్ని తొలగించినారు. శ్రీపాల్ వైద్యం కొరకు వారి తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తి అంతయు అమ్మి వైద్య%శీ% చేయించగా కొడుకును బ్రతికించు కోగలిగినాడు. తల్లిదండ్రులకు వృద్ధాప్య సమయంలో ఆసరాగా ఉంటాడు అనుకున్న వారి కళ్ళ ముందే జీవచ్ఛవంగా పడి ఉండడం చూసి కన్నీరు మున్నీర వుతున్నారు. వీరి విషయం తెలుస ుకున్న ఇజ్రాయిల్ దేశంలో అగ్గిమల్ల గ్రామం నివాసి సట్టు మల్ల య్య వారి మిత్రులు శ్రీపాల్ వైద్య ఖర్చులకు కోరుకుని 5000 రూపాయలను పంపడం జరిగింది. నిస్సహాయ స్థితిలో ఉన్న వీరి కుటుంబాన్ని సహృదయ దాతలు ముందుకు వచ్చి తమకు తోచినంత సహాయం చేయవలసిందిగా కోరారు. గ్రామ సర్పంచ్ కొక్కుల లచ్చవ్వ, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, కొక్కుల అంజి, సహాయం చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపినారు.

## ధర్మపురి లో ప్రపంచ జునోసిస్ దినోత్సవం

**ధర్మపురి జులై 06 (ప్రజామంటలు):** ప్రపంచ జోనాసిస్ డే సందర్భంగా ధర్మపురిలో 10కుక్కలకు వ్యాక్సిన్ వేయించడం జరిగినది. ఈ సందర్భంగా డా. సునీల్ సేవలను గుర్తించి, సన్మానించారు.



సునీల్ మాట్లాడుతూ....1885 సంవత్సరంలో జులై 6వ తేదీన "లూయిస్ ఫాశ్చర్" అను శాస్రవేత మొట్టమొదటగా పిచ్చికుక్క కాటుకు గురైన బాలునికి వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకా మందు విజయవంతంగా ఇచ్చాదాని తెలిపారు. జునోసిస్ అనగా జంతువుల నుండి మనుష్యులకు సంకమించే వ్యాధులను జునోటిక్ వ్యాధులు అంటారని, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 50,000 మంది ఈ వ్యాధుల బారి పడి చనిపోతున్నారని, దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జులై 6వ తేదీన జునొసిస్ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఇందువలన జంతు సంక్రమణ వ్యాధుల నివారణ మరియు అవగాహన దినోత్సవం నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లయన్ డా.రామకృష్ణ, జెడ్పీటిసి లయన్ చుక్క భీమరాజు, సెక్రటరీ లయన్ పైడి మారుతి, ట్రెసరర్ లయన్ సిరుపతి రాజన్న, లయన్ రంగ హరనాథ్, లయన్ కొండ వినయ్, లయన్ గంద్దె శ్రీనివాస్, ఆకుల దేవన్న పాల్గొన్నారు.

## జనగామ చౌరస్తాలో ఎమ్మెల్యే సైదిరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వైయస్సార్ టిపి

**జనగామ జూలై 6 (ప్రజామంటలు):** జనగామ చౌరస్తాలో వైయస్సార్ టిపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న పై దాడులకు నిరసనగా ఎమ్మెల్యే సైదిరెడ్డి దిష్టిబొమ్మ బుధవారం దగ్ధం చేశారు. ఈ



సందర్భంగా జనగామ జిల్లా అధ్యక్షులు గౌరబోయిన సమ్మయ్య,జనగామ నియోజకవర్గ కో ఆర్డినెటర్స్ చేవెళ్ల స్వామి మాట్లాడుతూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులపై అధికార టీఆర్ఎస్ పార్టీ నేతల ఆగడాలు ఎక్కువయ్యాయని అన్నారు. క్షేత్ర స్థాయిలో అరాచకాలతో పాటు వైయస్సార్ పార్టీ నాయకులపైనా భౌతిక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. మంగళవారం హుజుర్ నగర్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే సైదిరెడ్డి అనుచరులు షర్మిలక్క నిరుద్యోగ నిరాహార దీక్షకు ఆటంకం కలిగించడమే కాకుండా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న పై దాడులకు యత్నించారు. టీఆర్ఎస్ నాయకుల తీరుపై షర్మిలక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, రాత్రంతా జడివానలోనే నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ కో ఆర్డినెటర్స్ చేవెళ్లి స్వామి, ఇందుర్తి వెంకట్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ కో ఆర్డినెటర్ సంగాల యిర్మీయా, పాలకుర్తి కో ఆర్డినెటర్ సింగారం రవీందర్, జిల్లా మహిళ అధ్యక్షురాలు మనేగాళ్ల మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి, జిల్లా యూత్ అధ్యక్షులు ఊరడి శ్రీనివాస్, జిల్లా ఐ. టి వింగ్ అధ్యక్షులు మేడ ప్రశాంత్, బచ్చనపేట్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, నర్మెట్ట మండల అధ్యక్షులు మార్క రమేష్, రాము నాయక్, కొత్తపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంస్కృతి రక్షణే ప్రజానాట్యమండలి కర్తవ్యం

**వరంగల్ జూలై 06 (ప్రజామంటలు):** ప్రజా సంస్కృతి రక్షణే ప్రజా నాట్యమండలి కర్తవ్యం అని పి ఎన్ ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబరాజు యాదగిరి అన్నారు. వరంగల్ లో డి. రవి అధ్యక్షతన



వరంగల్ జిల్లా 9వ మహాసభలకు సాంబరాజు యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... దేశంలో కార్పోరేట్ విషసంస్కృతి పెరిగిపోతుందని ఆవేధన వ్యక్తంచేశారు. ప్రజా సంస్కృతి మరుగున పడిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాదం, కులోన్మాదం, మూఢనమ్మకాలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా వారిని చైతన్యవంతం చేసే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజానాట్యమండలి తన ప్రదర్శనల ద్వారా ఎనలేని కృషి చేస్తుందన్నారు. ప్రజల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తుందన్నారు. ఏళ్ల తరబడి ప్రపంచ శాంతి,స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పోరాటంలో, వివిధ సామాజిక సాంఘిక ఉద్యమాలకు ప్రజానాట్యమండలి వెన్నదన్నుగా నిలుస్తూనే, పోరాటాల రంగస్థలంగా ప్రజానాట్యమండలి నిలిచిందన్నారు . ఈ సభలో చింతమల్ల రంగయ్య, ఎం సాగర్ సందేశాలిచ్చారు. తదనంతరం మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దాసరపు అనిల్ ప్రధాన కార్యదర్శిగా వలదాసు దుర్గయ్య మొత్తం 12 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటి సభ్యులుగా డి.రవి,జీవన్.జన్ను సునంద, అఖిల్, జానీ, ప్రవీణ్, లావణ్య, వెంకట్, తదితరులున్నారు. జన్ను సునంద వందన సమర్పణ చేయగా అంతర్జాతీయ ఆకలి మంటల గీతంతో మహాసభ ముగిసింది.

## జనగామలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ 122 వ జయంతి

**జనగామ జూలై 6 (ప్రజామంటలు):** జనగామ పట్టణ బిజెపి ప్రధాన



కార్యదర్శి సంపత్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ 122 వ జయంతి సందర్భంగా పార్టీ ఆఫీసులో నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త పాల్గొని మాట్లా డుతూ.. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 370 ఆర్టికల్ రద్దు చేయాలని, మొట్టమొదటిగా పోరాటం చేసిన వ్యక్తియని రాజ్యాంగాలు రెండు చట్టాలు చెల్లవని నినదించిన స్వాతంత్ర సమరయోధులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్ శ్రీకాంత్, రాజు, ఎర్రం ప్రసాద్ పాల్గొన్నారు.

# విద్యారంగంపై నిర్లక్ష్యం వీడాలి!

విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై ఎబివిపి తెలంగాణ బంద్‌కు పిలుపిచ్చింది. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్నమొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవుతున్నారు. నిజానికి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరవాత సిఎం కెసిఆర్ కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇంతటి ఉదాత్తమైన పథకం ఎందుకనో ముందుకు సాగడం లేదు. నిజానికి ఇప్పటి వరకు సిఎం కెసిఆర్ చేస్తున్న పథకాలు ఒక ఎత్తయితే ఈ పథకం ఒక ఎత్తయ్యేది. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేది. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల పథకం అటకెక్కిందనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్‌ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇంగ్లీష్ మీడియాం స్కూళ్లుగా మారస్తున్నట్టు ఇరు రాష్ట్రాల సిఎంలు ప్రకటించారు. ప్రస్తుతానికి ఈ ప్రయత్నాలు కూడా మంచి ఫలితాలే ఇస్తాయని ఆశించాలి. హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అయితే గతంతో పోలిస్తే విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దు కోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక



బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. దాని వల్లనే తొలి సారిగా కార్పోరేట్ విద్యాసంస్థల పాతర్యాంకుల చరిత్రను తలకిందులు చేస్తూ ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యాసంస్థలు అగ్రస్థానం సాధిస్తున్నాయి. ఇది తెలంగాణ ప్రభుత్వం గురుకుల విద్యాలయాల ద్వారా చేస్తున్న నిశ్శబ్ద విప్లవం. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోల్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి. అలాగే ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

“ ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, “ నేటి కథ” శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# అత్యాశ పనికి రాదు

దేశ సంచారం చేస్తున్న ఓ సాధువు ఓ రోజు ఆ పట్టన రాజ వీధిలో నడుచుకొంటూ వెళుతున్నాడు.కొంత దూరం వెళ్ళాక ఆ దారిలో సాధువుకు ఓ బంగారు నాణెము కనబడింది.దానిని చేతికి తీసుకొని ఆ నాణేన్ని పోగొట్టుకున్న వాళ్ళెవరైనా వచ్చి అడిగితే ఇవ్వాలన్న వుద్దేశ్యంతో కాస్సేపు అక్కడే నిలబడి అటూ ఇటూ చూశాడు. నాణెం పోగొట్టుకున్న వాళ్ళెవ్వరూ రాలేదు.ఇక తనూ ఓ సాధువు అయినందున ఆ నాణెం తనకు ఏ మాత్రం ఉపయోగ పడదని,అసలు వుపయోగించుకోకూడదని దాన్ని ఆ రాజ్యంలో దారిద్ర్యపు రేఖకు క్రింద జీవించే ఓ పేదను గుర్తించి దానంగా ఇవ్వాలనుకున్నాడు.

సాధువు కాస్త దూరం వెళ్ళాక పొద్దుపోయింది.చీకటి పడుతుండగా అక్కడే దగ్గరగా వున్న ఓ సత్రంలోనికి వెళ్ళి తనతో తెచ్చుకున్న పళ్ళను ఆరగించి సంచిని తల క్రింద పెట్టుకొని హాయిగా నిద్రపోయాడు.

ఉదయం నాలుగు గంటలకే లేచి నదికి వెళ్ళాడు. సంజీవార్చనతో స్నానం ముగించుకొని, తిరిగి సత్రానికి వచ్చి ధ్యానంలో నిమగ్నమైయ్యాడు. కొంతసేపయ్యాక సాధువుకు పురవీధిలో రణగణ ధ్వనులు వినబడ్డాయి.ఆ శబ్దాలు ఆయన ధ్యానానికి భంగం కలిగించాయి. వెంటనే కళ్ళు తెరచి వీధి వేపుకు చూస్తూ సత్రం బయటికి వచ్చాడు. అక్కడ ఆ రాజ్యపు రాజు మందీ మార్బలంతో తూరుపు దిక్కునున్న రాజేంద్రపురి రాజ్యం మీదికి దండెత్తి వెళుతున్నట్టు గుర్తించాడు.

సాధువును చూశాడు రాజు. వెంటనే రథాన్ని ఆపి, క్రిందికి దిగి సైనికులను అక్కడే ఆపుదల చేసి సాధువు వద్దకు వచ్చాడు.”అయ్యా!నా రాజ్యాన్ని ఇంకా విస్తరించు కోవాలని, నా పొరుగు రాజ్యం మీదికి దండెత్తి వెళుతున్నాను. యుద్ధంలో జయం నన్నే వరించాలని ఆశీర్వదించండి”అని ప్రణమిల్లాడు.

అది విన్న సాధువు లోనికి వెళ్ళి తన బట్టల సంచిలో వున్న బంగారు నాణాన్ని తీసుకొని బయటికి వచ్చి,”రాజా!నేను ఈ రాజ్యంలో కాలిడి నేటితో పది దినములు గడిచాయి. మీ పరిపాలనలో రాజ్యంలోని ప్రజలు సుఖశాంతులతో సుభీక్షంగా బ్రతు



కుతున్నట్టు చెప్పారు. ఇదిగో!ఈ బంగారు నాణేన్ని మీ రాజ్యంలోని ఓ పేద పౌరునికి ఇద్దామని, అలాంటి వారికోసం వెతికాను. నాకెవ్వరూ కనిపించలేదు.

అందరూ మీ పరిపాలనలో ఏ లోటు లేకుండా జీవనాన్ని సాగిస్తున్నట్టు చెపుతున్నారు.ఈ పరిస్థితుల్లో ఎంతో గొప్పగా పరిపాలిస్తున్న మీరు ఈ రాజ్యాన్ని ఇంకా విస్తరించుకోవాలని అత్యాశతో పొరుగు రాజ్యం మీదికి దండెత్తి వెళుతున్నారు. అది ఏ మాత్రం సబబు కాదనిపిస్తోందని సాధువు హితవు చెప్పాడు.. ఇంకా, వున్న దానితో తృప్తి పడుతూ ప్రజలకు శాంతియుతమైన మంచి పరిపాలనను అందిస్తూ ముందుకు సాగాలి.అదే మీరిప్పు డు చేస్తోంది.కనుక మీ రాజ్యాన్ని ఇంకా విస్తరించుకోవాలని పొరుగు రాజ్యం మీదికి దండెత్తి వెళుతున్నమీరు, మీ దేశ ప్రజలకన్నాపేదవారన్న భావన నాకు కలిగింది. అందుచేత ఈ నాణెం తీసుకోవటానికి మీరే అర్హులు. తీసుకొండి!”అంటూ బంగారు నాణేన్ని రాజుకు ఇవ్వ బోయాడు సాధువు.

ఒక్కనిముషం విస్మయానికి గురైన రాజు ఆలోచనల్లో పడ్డాడు.వెంటనే”నా కళ్ళను తెరిపించారు స్వామీ!నిజంగా అత్యాశతో పొరుగు రాజ్యాన్ని నా రాజ్యంలో కలుపుకోవాలని యుద్ధానికి బయలుదేరిన నేను తద్వారా కలిగే ప్రాణ,ఆస్తి నష్టాన్నిగూర్చి ఆలోచించలేక పోయాను.ఇప్పుడు నా తప్పును గ్రహిస్తున్నాను.నిజంగా నా రాజ్యంలో హాయిగా,గౌరవంగా జీవనాన్ని సాగిస్తున్న నా దేశ పౌరులకన్నా నేను తక్కువై పోయాను.ఇందుకు కారణం నా అత్యాశే!కనుక ఇకపై యుద్ధం రూపేణా ఆస్తి,జన నష్టంకు తావివ్వక ఇది చాలనుకొని తృప్తితో సుపరిపాలనను అందిస్తూ శాంతియుతంగా ముందుకు సాగుతాను.వస్తాను”అంటూ వెనుదిరిగాడు రాజు.

–బొందల నాగేశ్వరరావు,
చెన్నై,9500020101

# జనరంజక పాలకులు కాకతీయ ప్రభువులు

## జూలై 7నుండి 13వరకు కాకతీయ వైభవ సప్తాహం

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు కాకతీయ సప్తాహం పేరుతో ఘనంగా వేడుకలను నిర్వహించ నున్నారు. ఓరుగల్లు ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని పాలించిన కాకతీయుల ఘనకీర్తిని చాటేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదు సార్లు కాకతీయ ఉత్సవాలు నిర్వహించగా, చివరి సారిగా 2012-13లో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాకతీయ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది.

శాతవాహనుల అనంతర కాలంలో తెలుగు జాతిని సమైక్యం చేసి, ఏకచ్ఛత్రాధిపత్యం క్రిందికి తెచ్చిన హైందవ రాజవంశీయులు కాకతీ యులు. క్రీ. శ. 950 - 1100 మధ్య కాలంలో కాకతీయుల పూర్వీకులు రాష్ట్రకూటులకు, లేదా పశ్చిమ చాళుక్యులకు లేదా తూర్పు చాళుక్యులకు (దశలను బట్టి) సామంతులుగా, ఉద్యోగులుగా ఉండేవారు. రాష్ట్రకూటులకు, వేంగి రాజులకు మధ్య జరిగిన యుద్ధాలలో ప్రశంసనీయమైన పాత్ర వహిం చి, తన ప్రభువు ప్రోత్సాహంతో రాజ్యాన్ని ఏర్పరచుకొన్నాడు. అతని వంశస్థులు ప్రోలరాజు, బేతరాజు, రెండవ ప్రోలరాజు క్రమంగా తెలంగాణా ప్రాంతంలో పశ్చిమ చాళుక్యుల పాలనను అంతమొందించ గలిగారు. తరువాత కాకతీయ సామ్రాజ్యం నేటి చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బస్తర్ నుంచి మొదలుకొని కర్ణాటక లోని బీదర్ వరకు, కళింగ నుంచి మొదలుకొని విక్రమసింహపురి వరకు ఓరుగల్లు రాజధానిగా విస్తరించ బడింది. ఆంధ్ర శాతవాహనుల తర్వాత విడిపోయిన తెలంగాణ, కోస్తా, రాయల సీమ ప్రాంతాలను ఏకం చేసి పరిపాలించిన మొదటి రాజ వంశీయులు కాకతీయులు. కాకతీ యుల పరిపాలకుల్లో రుద్రదేవుడు, గణపతిదేవుడు, రుద్రమదేవి, ప్రతాపరుద్రుడు ముఖ్యులు. మంచి పరిపాలనా దక్షులు.

తెలంగాణ ప్రాంతాన్ని క్రీపూ 750 నుంచి 1323 వరకు జనరంజకంగా పరిపాలించిన రాజవంశం కాకతీయులు. ఆంధ్రదేశాన్నంతటినీ ఏకతాటిపైకి తెచ్చి పరిపాలించిన సమర్థులు. వీరికి ఆంధ్ర దేశాదీశ్వర అనే బిరుదు ఉంది కాకతీయుల కులదేవత కాకతి ఆరాధకులు కాబట్టే వారు కాకతీయులు అయ్యారని చరిత్రకారుల అభిప్రాయం.

700 సంవత్సరాల చరిత్ర గల కాకతీయుల కాలం నాటి అద్భుత కళా నైపుణ్యాలకు ప్రతీకగా ప్రసిద్ధికెక్కిన పర్యాటక ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయటంలో తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు తీసుకురావడానికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారు.

స్వల్పకాలిక విరామం తర్వాత ప్రభుత్వం తిరిగి కాకతీయ ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది. 2022 జూన్ 5న ప్రగతి భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాకతీయ వైభవ సప్తాహం వాల్ పోస్టర్ ను



ఆవిష్కరించారు. 2022 జూలై 3న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో ‘కాకతీయ వైభవ సప్తాహం’ పేరుతో ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించ బడింది. కాకతీయ వంశం, చరిత్ర, ఇక్కడి ప్రాంతాలపై అవగాహన ఉన్నవాళ్ళతో ఉత్సవాలకు కమిటీలు ఏర్పాటు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం 7 రోజుల పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాంస్కృతిక ఉత్సవంగా 2022 జూలై 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న కాకతీయ వైభవ సప్తాహంలో కాకతీయుల అలనాటి విశిష్టతను, గొప్పతనాన్ని నేటి తరాలకు చాటిచెప్పేలా పలు కార్యక్రమాలను రూపొందించారు. ఈ సప్తాహాన్ని ఘనంగా జరిపేందుకు ప్రభుత్వం 50 లక్షల రూపాయలు కేటాయించింది.

ఒకప్పటి మహా సామ్రాజ్యపు వారసుడు కమల్ చంద్ర భంజ్ దేవ్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రానున్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాసర్ నేతృత్వంలో ఉత్సవ కమిటీ రూపొందించి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోని బస్తర్ వరకు వెళ్లి 22వ తరం వారసులు కమల్‌చంద్ భంజ్‌దేవ్ ను స్వయంగా కలిసి కాకతీయ సప్తాహం పేరుతో జరుగుతున్న కాకతీయ ఉత్సవాలకు ఆహ్వానిం చారు.

కాకతీయ వారసుడు కమల్ చంద్ర భంజ్ కు 111 మంది పేరిణి కళాకారులతో స్వాగత కార్యక్రమం, ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన అన్నివర్గాల మేధావులు, కవులు, సాహితీ వేత్తలను గౌరవించు కోవడం, సాహితీ, సాంస్కృతిక, కళా కార్యక్రమాలు, మేథో చర్చల నిర్వహణ, వరంగల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా, పండుగ వాతావరణం నెలకొనేలా విద్యుత్ దీపాలతో అలంకరించడం, కాకతీయుల వైభవంపై ఎన్ఐటీ, కాకతీయ, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించడం తదితర కార్యక్రమాలకు రూప కల్పన చేశారు.

టార్చ్ అనే స్వచ్ఛంద సంస్థ కాకతీయులపై గత కొన్ని నెలలుగా అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఉత్సవాల సందర్భంగా ఈ సంస్థ కాకతీయుల నిర్మాణాలపై సేకరించిన 700 చిత్రాలతో ప్రదర్శన, ఇంకా కాకతీయుల వైభవాన్ని చాటిచెప్పే అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తు న్నారు. ఉత్సవాలను హనుమ కొండతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## నూపుర్ శర్మ కేసుతో కదలికరావాలి

### మేధావుల లేఖపై చర్చ జరగాలి

### సామరస్య పూర్వక వాతావరణం కోసం కృషి చేయాలి

న్యూఢిల్లీ,జూలై6(ఆర్‌ఎన్‌ఎ): బిజెపి బహిష్కృత నేత నూపుర్ శర్మ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జేబీ పార్డీవాలా చేసిన వ్యాఖ్యలు లక్ష్మణ రేఖను దాటాయని ఆందోళన వ్యక్తం చేస్తూ 117 మంది ప్రముఖులు సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణకు బహిరంగ లేఖ రాయడం సమస్య తీవ్రతను తెలియచేస్తోంది. కేవలం నూపుర్ శర్మనే ఎందుకు టార్గెట్ చేశారన్న ప్రజల డిమాండ్‌కు ఇప్పుడు మద్దతు దక్కింది. దీనిపై చర్చ జరగాలి. దేశంలో ఓ సమారస్య పూరక వాతావరణం వచ్చేలా చేయాలి. నిజానికి మత విశ్వాసాల విషయంలో ఎవరు కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా చూడాలి. ముందుగా ఇలాంటి లక్ష్మణరేఖ రాసుకోవాలి.

మతం ఏదైనా తమదే ఉన్నతమైన దన్న భావనలో కొందరు అతిగా వ్యవహరిస్తున్నారు. తమ మతంపై ఎలాంటి వ్యాఖ్యలు సహించని వారు ఇతర మాతాలను తృణీకరించడం, చిల్లరగా వ్యాఖ్యానించడం, తలలునరకడం అన్నది రాక్షస కృత్యానికి పరాకాష్టగా చూడాలి. ఇలాంటి అరాచకాలను అరికట్టడానికి ఎంతటి కఠిన చర్యలకు అయినా ఉపక్రమించాలి. ఇకపోతే నూపు÷– శర్మ విషయంలో సిజెఐకి లేఖ రాసిన వారిలో 15 మంది మాజీ న్యాయమూర్తులు, 77 మంది మాజీ ఉన్నతాధికారులు, 25 మంది సాయుధ దళాలకు చెందిన మాజీ అధికారులు ఉన్నారు. పిటిషన్‌లో నూపుర్‌శర్మ లేవనెత్తిన అంశాలకు.. జడ్జిలు చేసిన వ్యాఖ్యలకు.. న్యాయశాస్త్రం ప్రకారం ఎలాంటి సంబంధమూ లేదని.. న్యాయమూర్తులు మునుపెన్నడూ లేని విధంగా న్యాయపరిపాలనలోని అన్ని నిబంధనలనూ అతిక్రమించారని అభ్యంతరం వెలిబుచ్చారు. వేరే రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌లను బదిలీ చేయడానికి, ఒకటిగా చేసే అధికార పరిధి హైకోర్టులకు లేదనే విషయం పూర్తిగా తెలిసి కూడా.. హైకోర్టుకు వెళ్లాలని సూచించిందంటూ ధ్వజమెత్తారు. రాజ్యాంగం ప్రకారం అన్ని వ్యవస్థలూ తమ విధులు నిర్వర్తిస్తేనే ఏ దేశ ప్రజాస్వామ్యమైనా చెక్కుచెదరకుండా ఉంటుంది. ఇటీవల సుప్రీంకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు చేసిన వ్యాఖ్యలు లక్ష్మణరేఖను దాటాయి. అందుకే మేం ఈ బహిరంగ ప్రకటన విడుదల చేయాల్సి వస్తోంది. నూపుర్‌శర్మ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జేబీ పార్డీవాలా మునుపెన్నడూ లేనివిధంగా చేసిన దురదృష్టకర వ్యాఖ్యలు దేశంలోపల, వెలుపల అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశాయని వారు ప్రస్తావించారు. నిజానికి ఇలాంటి సందర్భాల్లో సుప్రీం ఉన్నతంగా వ్యవహరించి ఉంటే ఇవాళ ఇలాంటి సందేహాలు వచ్చేవికావు. అభ్యంతరాలు ఉండేవి కావు. ఆ వ్యాఖ్యలు న్యాయవ్యవస్థలోని అన్ని నిబంధనలనూ అతిక్రమించినట్టుగా పిటిషన్‌తో సంబంధం లేకుండా.. నూపుర్‌శర్మను దోషిగా నిర్ధారిస్తూ న్యాయనిర్ణయం చేసినట్లుగా ఉన్నాయని వారు తమ లేఖలో పేర్కొన్నారు. ’దేశంలో ప్రస్తుత పరిస్థితులకు ఆమే పూర్తిగా కారణం’ అన్న ధర్మాసనం వ్యాఖ్యలకు ఎలాంటి హేతుబద్ధతా లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా.. ఉదయ్‌పూర్‌లో పట్టపగలు జరిగిన దాడి కేసులో నిందితులకు వర్చువల్‌గా నిర్దోషిత్వాన్ని ప్రసాదించినట్లయిందన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి, సారానికి విఘాతం కలిగించే విధంగా ఉన్నాయి. అలాంటి తీవ్ర వ్యాఖ్యలతో పిటిషనర్‌పై ఒత్తిడి తేవడం.. విచారణ లేకుండానే దోషిగా తేల్చడం.. పిటిషన్‌లో లేవనెత్తిన అంశాలపై న్యాయాన్ని నిరాకరించడం.. ఇవేవీ ప్రజాస్వామిక సమాజం లక్షణాలు కాబోవని వారు పేర్కొన్నారు. అయితే ఇప్పుడు సుప్రీం సిజె దీనిపై ఎలాంటి చర్య తీసుకుంటారన్నది ముఖ్యం. ఆయన తీసుకునే నిర్ణయంపైనే తదుపరి కార్యాచరణ ఉంటుంది. ఈ కేసు ద్వారా భిష్యత్ ప్రమాదాల నిరోధానికి మార్గం చూపితే మంచిది. బీజేపీ బహిష్కృత నేత నుపుర్ శర్మకు నోటిపై అదుపు లేకపోవడం వల్ల దేశం మొత్తం అగ్ని గోళంగా మారే పరిస్థితి వచ్చిందని సుప్రీంకోర్టు మండిపడిన సంగతి తెలిసిందే. దేశంలో జరిగిన పరిణామాలకు ఆమె ఒక్కరే బాధ్యురాలని తేల్చిచెప్పింది. నిరసనలు, హింసాత్మక ఘటనలు, అల్లర్లకు దారితీసేలా మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నుపుర్ శర్మ దేశానికి క్షమాపణలు చెప్పాల్సిందేనని స్పష్టం చేసింది. చీఫ్ పబ్లిసిటీ, రాజకీయ అజెండా లేదా నీచమైన ఎత్తుగడల కోసమే ఇలాంటి మాటలు మాట్లాడినట్లు కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

## నిత్యం లాంచీల్లోనే లంకగ్రామాల ప్రయాణం

### రోడ్డు సౌకర్యాలుంటే ప్రమాదాలు తప్పేవి
### ప్రమాదాలు పొంచివున్నా పట్టించుకోని పాలకులు

కాకినాడ,జూలై6(ఆర్‌ఎన్‌ఎ): పాపికొండల యాత్రంటే పరమేశ్వరుని సన్నిధికే అన్న రీతిగా గతంలో జరిగిన ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటిని అరికట్టేలా చర్యలకు దారిచూపడం లేదు. పర్యాటక రంగంలో నిర్లక్ష్యం కళ్లకు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. రహదారుల్లేక, ప్రత్యామ్నాయ మార్గాలు కనిపించక జిల్లాలో 70 వరకు గ్రామాల ప్రజలు పడవ ప్రయాణాలపైనే ఆధారపడుతున్నారు. అనేక గ్రామాలకు రహదారులు లేక, త్వరగా వెళ్లేందుకు జలమార్గాలను వెతుక్కుంటున్నారు. జలమార్గాలను అభివృద్ధి చేస్తామన్న పాలకులు గోదావరిలో ఒక్క లాంచీ మార్గాన్ని అయినా పట్టించుకోలేదు. ఇకపోతే పడవ నిర్వాహకులు తమకెంత సొమ్ము వస్తుందని చూసుకుంటున్నారే తప్ప పరిమితిని పట్టించుకోవడం లేదు. ప్రయాణికుల రాకపోకలకు పడవలను అనుమతించకూడదు. లాంచీలు, పంటుల పైనే ప్రయాణాలు సాగించాలి. ఇప్పుడా లాంచీలు, పంటులే ప్రమాదాలకు గురై బలితీసుకుంటున్న నేపథ్యంలో పడవ ప్రయాణాలు దినదిన గండంగా మారాయి. ప్రమాదం జరిగాక హడావుడి చేయడం తప్ప నిబంధనలు, జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పరిమితికి మించి ఎక్కిన ప్రయాణికులతో నడుస్తోంది. గతంలో మంటూరు, వాడపల్లి మధ్య లాంచీ ప్రమాదానికి గురైన తీరు నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రయాణికులు జలసమాధి కావడం తప్ప మరో మార్గం లేదు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అధికారుల కళ్లముందే పరిమితికి మించిన ప్రయాణికులతో పడవలు నడిచాయి. కానీ, ఏ ఒక్క అధికారీ పట్టించుకోలేదు. ప్రమాద స్థలాన్ని చేరుకునేందుకు కూడా ఇలాంటి పడవలపైనే ప్రయాణాలు సాగుతున్నాయి. జనాల రద్దీ దృష్ట్యా అక్కడున్న లాంచీలను తిప్పాల్సిందిపోయి ప్రమాదకరమైన పడవ ప్రయాణానికి అధికారులు అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఏముందిలే ఈ ఒక్కరోజే కదా అన్నట్టుగా అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. ఇక్కడ రోజూ జరుగుతున్న తంతు కూడా దాదాపు ఇదే. లాంచీ ప్రయాణాలతోపాటు పడవ ప్రయాణాలు సమాంతరంగా సాగుతున్నాయి. లాంచీలే ప్రమాదాలకు గురవుతుంటే పడవల భద్రత గురించి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ముమ్మిడివరం, ఐ.పోలవరం, కె.గంగవరం మండలాల పరిధిలోకి వచ్చే సలాదివానిపాలెం, కమిని, గురజాపులంక, శౌరిలంక, కొత్తలంక, గోగుల్లంక గ్రామాలకు పడవల ద్వారానే రాకపోకలు సాగిస్తున్నారు. 1992లో గోగుల్లంక, భైరవలంక మధ్య చింతేరు పాయలో పడవ బోల్తాపడి తొమ్మిది మంది మృతి చెందారు.

## ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధిగా మందా జగన్నాధం

**బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎంపి**

న్యూఢిల్లీ,జూలై6:ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ, టీఆర్ఎస్ సీనియర్ నేత మందా జగన్నాథం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ సమక్షంలో మందా జగన్నాథం బాధ్యతలను స్వీకరించారు.



రెండోసారి తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా తనకు అవకాశం ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు మందా జగన్నాథం ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య సంధాన కర్తగా పనిచేసి, రాష్ట్రానికి ఎక్కువ నిధులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. తెలంగాణలోని వివిధ ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు త్వరితగతిన వచ్చేలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను, పెండింగ్ ఉన్న బకాయిల అంశాలను కేంద్రప్రభుత్వం దగ్గరకు ఎప్పటికప్పుడు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తానని మందా జగన్నాథం చెప్పారు.

## ఖాళీ ప్రాంతాలన్నీ పచ్చగా మెరవాలి

**8వ విడత హరితహారంలో చురకుగా మొక్కలు నాటాలి**
**ఈయేడాది 19.54 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యం**
**అధికారులతో సమీక్షలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

హైదరాబాద్,జూలై6: రాష్ట్రంలోఉన్నఅన్ని ఖాళీ ప్రాంతాలు హరితమయం అయ్యేలా ఎనిమిదవ విడత హరితహారంలో భాగంగా మొక్కలు నాటాలని అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత శాఖలను కోరారు. గత ఏడు విడతల హరితహారం కార్యక్రమాల అనుభవాలను పరిగణలోకి తీసుకుని ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఈయేడాది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఎనిమిదవ విడత తెలంగాణకు హరితహారం పురోగతిపై రాష్ట్రస్థాయి పరిశీలన- సమన్వయ కమిటీ సమావేశం బుధవారం అరణ్య భవన్ లో జరిగింది. అటవీ, మున్సిపల్, సాగునీటి, పంచాయితీ రాజ్ శాఖలతో పాటు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శాఖల వారీగా పెట్టిన మొక్కలు నాటే లక్ష్యాలు, నర్సరీల్లో లభ్యత, అవసరమైన సామాగ్రి, పురోగతిపై సమీక్షా సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఈయేడాది 19.54 కోట్ల మొక్కలు రాష్ట్ర వ్యాప్తంగా నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పంచాయితీ రాజ్ 8.76 కోట్లు, మున్సిపల్ శాఖ- 7.32 కోట్లు సాగునీటి శాఖ-5 కోట్లు, అటవీ శాఖ- 1.54 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ధేశిరచారు.హరితహారం కార్యక్రమాన్ని ఎట్టిపరిస్థితుల్లో రోటీన్ కార్యక్రమంగా తీసుకోవద్దని, ఈ కార్యక్రమం వల్ల పర్యావరణ హితంతో పాటు, ప్రభుత్వానికి, పాల్గొన్న శాఖలకు అన్ని వర్గాల



నుంచి ప్రశంసలు వస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ సూచించారు. రుతుపవనాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిన నేపథ్యంలో మంచి వర్షాలు కురుస్తున్నాయని, మొక్కలు నాటడాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. వీలైనంత వరకు పెద్ద మొక్కలు నాటడం ద్వారా బతికే శాతాన్ని వందశాతం పొందవచ్చని స్పష్టం చేశారు. ప్రాంతాలను, నేలతత్వాన్ని బట్టి మొక్కలు నాటాలని, వీలైనంత వరకు నేటివ్ స్పీసీస్ కు(ప్రాంతీయ మొక్కలకు) ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కోనో కార్పస్ రకం మొక్కలు నాటడంపై భిన్నాభిప్రాయలు ఉన్నందున వాటిని హరితహారంలో భాగంగా నాటడాన్ని నిలిపివేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో మొక్కలు నాటే కార్యాచరణపై సమీక్షించారు.ఇరిగేషన్ శాఖ పరిధిలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల వెంట పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ఈసారి ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు వెల్లడించాడు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ ఎం డోబ్రియాల్, మున్సిపల్ శాఖ కమిషనర్ డాక్టర్ సత్యనారాయణ, అదనపు పీసీసీఎఫ్ ఏ.కే.సిన్హా, హెచ్ఎండీఏ డైరెక్టర్ (అర్బన్ ఫారెస్టీ) డాక్టర్ ప్రభాకర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేరళ మంత్రి సాజి చెరియన్ రాజీనామా

**విమర్శలు రావడంతో తప్పుకున్న మంత్రి**

తిరువనంతపురం,జూలై6: రాజ్యాంగాన్ని తీవ్రంగా విమర్శించిన కేరళ మంత్రి సాజి చెరియన్ తన మంత్రి పదవికి బుధవారం రాజీనామా చేశారు. రాజ్యాంగం గురించి తాను చేసిన వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని చెప్పారు. తాను రాజ్యాంగాన్ని కించపరచలేదన్నారు. కేరళలోని పట్టనంతిట్టలో మంగళవారం జరిగిన సీపీఎం కార్యక్రమంలో సాజి చెరియన్ మాట్లాడుతూ, భారత దేశానికి గొప్ప లిఖితపూర్వక రాజ్యాంగం ఉందని మనమంతా చెప్తూ ఉంటామని, అయితే భారతదేశంలో అత్యధికులను కొల్లగొట్టడానికే ఈ రాజ్యాంగాన్ని రాశారని తాను అంటానని చెప్పారు. బ్రిటిషర్లు తయారు చేసిన దానిని ఓ భారతీయుడు రాజ్యాంగంగా రాశారని అన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని మన దేశంలో 75 సంవత్సరాల నుంచి అమలు చేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని విమర్శించిన కేరళ మంత్రి, సీపీఎం నేత సాజి చెరియన్ ను మంత్రి పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర గవర్నర్‌ను బీజేపీ మంగళవారం డిమాండ్ చేసింది. మల్లపల్లిలో ప్రతివారం నిర్వహించే రాజకీయ వ్యాఖ్యాన కార్యక్రమం 100వ ఎపిసోడ్‌లో సాజి రాజ్యాంగాన్ని విమర్శించారని ఆరోపించింది. గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు కేరళ బీజేపీ అధ్యక్షుడు కే సురేంద్రన్ రాసిన లేఖలో, సాజి చెరియన్ తన వ్యాఖ్యల ద్వారా మనదేశ రాజ్యాంగాన్ని, దాని నిర్మాతలను కించపరిచారని, అవమానించారని ఆరోపించారు. భారతీయులందరి హక్కులను పరిరక్షించేవిధంగా, అందరినీ కలుపుకునిపోయే విధంగా, అందరికీ వర్తించే విధంగా ఎంతో శ్రమతో దీనిని రూపొందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కూడా సాజి అవమానించారన్నారు. మనదేశ పునాదులను ధ్వంసం చేసే లక్ష్యంతో ఉద్దేశపూర్వకంగానే ఈ ప్రయత్నం జరిగిందన్నారు. ఇది ఓ ఎమ్మెల్యే హోదాకు తగదని, అంతేకాకుండా రాజ్యాంగాన్ని బలపరచవలసిన మంత్రికి కూడా తగదని చెప్పారు. ఈ నేపథ్యంలో సాజి చెరియన్‌ను తక్షణమే కేరళ రాష్ట్ర మంత్రివర్గం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

సాజి చెరియన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే వీడీ సతీశన్ కూడా డిమాండ్ చేశారు. రాజీనామా చేయకపోతే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అయితే సాజి చెరియన్‌ను మంత్రి పదవి నుంచి తొలగించాలని బీజేపీ చేసిన డిమాండ్‌ను కేరళ అధికార కూటమిలోని సీపీఎం తోసిపుచ్చింది. ఆయన అనుకోకుండా నోరు జారి మాట్లాడారని తెలిపింది. ఇదిలావుండగా, సాజి చెరియన్ ఈ అంశంపై వివరణ ఇచ్చారు. తాను రాజ్యాంగ విలువలను బలపరుస్తానని చెప్పారు. రాజ్యాంగ విలువల సాధనలో తాను, తన పార్టీ ముందు వరుసలో ఉంటాయన్నారు. రాజ్యాంగం ప్రకారం అందరికీ సాంఘిక న్యాయం, ఆర్థిక భద్రత ఉన్నాయని, అయితే ఆ రాజ్యాంగాన్ని అమలుపరచాలంటే కోర్టును ఆశ్రయించడం తప్ప మరో మార్గం ఉండటం లేదని అన్నారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేయాలని తాను చెప్పానని తెలిపారు. అయితే నిరసనలు వ్యక్తంకావడంతో రాజీనామ చేయక తప్పలేదు.

## దేశ వ్యాప్తంగా జోరందుకున్న వానలు

ముంచెత్తుతున్న భారీ వర్షాలు
పలుచోట్ల భారీ ఆస్తినష్టం
మరోరెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
ముంబైకి ఆరెంజ్ అలర్ట్ జారీ
హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు
తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
కడెం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద



నైరుతి ఋతుపవనాల ప్రభావంతో దేశ వ్యాప్తంగా వానలు జోరందుకున్నాయి. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముంబైని వర్షాలు ముంచెత్తాయి. నగరంలోని పలు ప్రాంతాలు నదులను తలపించాయి. ట్రాఫిక్ అంతరాయంతో ముంబై నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల భారీ ఆస్తినష్టం జరిగింది. మరోరెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పింది. దీంతో ముంబైకి ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు అధికారులు. నైరుతి ప్రభావం దేశవ్యాప్తంగా ఉధృతమైంది. వానకు తోడు చాలా చోట్ల ఈదురుగాలులు ప్రాణాలమీదకు తెస్తున్నాయి. కేరళలో వయనాడ్‌లో దారిన పోయే వ్యక్తిపై అమాంతం పెద్ద చెట్టు కూలిపడింది. ఇటు కర్నాటకలోనూ నేషనల్ హైవేపై వెళ్తున్న ఓ కారుపై పెద్ద చెట్టు కొమ్మ విరిగిపడింది. ఇక కొండ ప్రాంతాల్లో జలపాతాల నుంచి జలధార కురుస్తోంది. ఇళ్లలోకి భారీగా వరద నీరు వస్తుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో కర్ణాటకలో ఎక్కడ చూసినా నీళ్లే కనపడుతున్నాయి. భారీ వర్షాలతో దక్షిణ కర్నాటకలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. స్కూళ్లు,కాలేజీలు పూర్తిగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్ భారీ వర్షాలు కురుస్తున్నాయి. కులు ప్రాంతంలో వరద కారణంగా పలు చోట్ల ఇళ్లు భారీగా దెబ్బతిన్నాయి. వరద ఉధ్ధృతికి ఆరుగురు కొట్టుకుపోయినట్లు అధికారులు చెప్పారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కొండ ప్రాంతం నుంచి భారీగా వరద పారుతోంది. ఉత్తరాఖండ్‌లో కూడా భారీవర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఘాట్‌రోడ్‌ల్లో వరద ముంచెత్తింది. ఉత్తరకాశీ-యమునోత్రి హైవేపై భారీగా వరద చేరడంతో రోడ్డు మూసివేశారు. దీంతో రోడ్డుకు రెండు వైపులా వాహనాలు నిలిచిపోయాయి.ఇటు లోయ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఇళ్లల్లోకి నీరు చేరుతుండడంతో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇటు కాశ్మీర్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొండ ప్రాంతాల నుంచి భారీగా వరద రావడంతో బురద కొట్టుకువస్తోంది. దీంతో ఇళ్లలో మొత్తం బురద నిండిపోయింది.

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. గడిచిన 24 గంటల్లో 30జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.కాగా నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, నిర్మల్, నల్లగొండ, మంచిర్యాల, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో పలు చోట్ల అతి భారీ వర్షాలు కురిసినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.అలాగే ఈనెల10వ తేదీ వరకు పలుజిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. డెం ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో జలాశయంలోకి పెద్దఎత్తున వరద వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టులోకి ప్రస్తుతం 9861 క్యూసెక్కుల నీరు వస్తుండగా, 16,084 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదిలేస్తున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులుకాగా, ప్రస్తుతం 693 అడుగుల వద్ద నీరు ఉన్నది. కాగా గురువారం నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, యాదాద్రి భువనగిరి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొన్నది. రాష్ట్రంపై నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయని తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## బూస్టర్ డోస్‌పై కేంద్రం కీలక నిర్ణయం

### గ్యాప్‌ను 9 నుంచి 6 నెలలకు కుదింపు

### రాష్ట్రాలకు సమాచారం ఇచ్చిన వైద్యారోగ్య శాఖ

న్యూఢిల్లీ,జూలై6: దేశంలో కరోనా కేసులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పాజిటివ్ కేసుల సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొవిడ్ వ్యాక్సిన్ సెకండ్ డోస్, బూస్టర్ డోస్ మధ్య గ్యాప్ 6 నెలలకు తగ్గించింది. నేషనల్ టెక్నికల్ అడ్వైజరీ గ్రూప్ ఆన్ ఇమ్యూనైజేషన్ సూచన మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. కోవిడ్ బూస్టర్ డోస్ కాలపరిమితి 3 నెలలు తగ్గిస్తున్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తాజాగా ప్రకటన విడుదల చేసింది. 18-59 ఏళ్లవారు రెండో డోస్ తీసుకున్న 6 నెలలకు బూస్టర్ డోస్ తీసుకునేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. గతంలో 2 డోసులు పూర్తయిన 9 నెలల తరువాత మాత్రమే బూస్టర్ డోస్ తీసుకోవాలనే నిబంధన ఉండేది. స్టాండింగ్ టెక్నికల్ సబ్ కమిటీ సిఫార్సు మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ లేఖ ఈ మేరకు రాష్ట్రాలకు లేఖ రాశారు. వ్యాక్సినేషన్ సెంటర్లు, గృహస్థాయిలో బూస్టర్ డోస్ ఇచ్చేందుకు రాష్ట్రాలు సిద్ధం కావాలని ఆ లేఖలో సూచించారు. భారత్‌లో కోవిడ్-19 కేసులు క్రమంగా పెరుగుతున్న ప్రస్తుత సమయంలో బూస్టర్ డోస్ త్వరగా ఇవ్వాలనే ఆలోచనలో భాగంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. భారత్‌లో గడచిన 24 గంటల్లో 16,159 కోవిడ్ వ్యాక్సిన్ సెకండ్ డోస్, బూస్టర్ డోస్టర్ మధ్య గ్యాప్ 9 నెలలుగా ఉంది. ఈ వ్యవధిని కేంద్రం 6 నెలలు లేదా 26 వారాలకు తగ్గించింది. 18 నుంచి 59 ఏండ్ల మధ్య వయసు ఉన్నవారు రెండో



కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 28 మంది కోవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం యాక్టివ్ కేసులు 1,15,212గా ఉన్నాయి. ఇప్పటివరకూ 198 కోట్ల డోసులను ప్రజలకు ఇవ్వడం జరిగిందని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం డోస్ కొవిడ్ టీకా తీసుకున్న 6 నెలలకు బూస్టర్ డోస్ తీసుకోవచ్చని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య కార్యదర్శి రాజేష్ భూషణ్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, నిర్వహకులకు లేఖ రాశారు.

## ప్రపంచంలో మొత్తంగా భారత్‌లోనే పత్తి ఎక్కువ

### అమెరికాలో బేయర్ పత్తి పరిశోధన కేంద్రం సందర్శించిన మంత్రి

### పత్తిలో ఉత్పాదకత పెంచడంపై అద్యయనం చేస్తున్నామన్న నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,జూలై6: ప్రపంచంలో ప్రధాన వాణిజ్య పంటల్లో పత్తి ఒకటని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వస్త్ర పరిశ్రమకు అది మూలాధారమని చెప్పారు.
ప్రపంచవ్యాప్తంగా పండే నాలుగు రకాల పత్తిపంటల్లో 90 శాతం గాస్పియం హిర్సూటం రకానికి చెందిందే ఉంటుందన్నారు.
అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో ఉన్న బేయర్ పత్తి విత్తన, జన్యు పరిశోధన కేంద్రాన్ని మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నదని అన్నారు. ప్రపంచంలో అత్యధికంగా భారత్‌లో సుమారు 6.2 మిలియన్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతున్నదని చెప్పారు. ఇండియాతోపాటు చైనా, అమెరికాలలో పత్తి ఎక్కువగా సాగవుతుందని చెప్పారు.
భారతదేశంతోపాటు ప్రధానంగా దక్కన్ పీఠభూమి పత్తి సాగుకు అత్యంత అనుకూలమని వెల్లడించారు. దేశంలో 2030 నాటికి పత్తి ఉత్పత్తి 7.2 మిలియన్ టన్నులకు చేరుందన్నారు. 2002 నుంచి పురుగులను తట్టుకునే బోల్‌గార్డ్ రకం హైబ్రీడ్ పత్తి సాగవుతుందని, దీంతో పంట ఉత్పాదకత పెరిందని తెలిపారు. బేయర్ విత్తన సంస్థ అనేక దేశాల్లో పరిశోధనలు జరిపి అక్కడి వాతావరణ, భూ పరిస్థితులకు అనుకూలమైన ఎక్కువ దిగుబడినిచ్చే రకాలను అందిస్తున్నదని చెప్పారు. పత్తిసాగులో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించడం, ఉత్పాదకత పెంచడంతోపాటు పంటకోతలో ఉన్న సమస్యలను సరళీకరించేందుకుకు అమెరికాలో అధ్యయనం చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణకు పత్తి, మొక్కజొన్న, కూరగాయల రకాల్లో నూతన వంగడాలను అందించేందుకు బేయర్ సంస్థ సంసిద్ధత వ్యక్తంచేసిందన్నారు. అమెరికాలో వ్యవసాయ కమతాలు పెద్దవికావడంతో వారు యాంత్రీకరణతో అద్భుతాలు సృష్టిస్తున్నారని తెలిపారు. తక్కువ విస్తీర్ణంలో తక్కువ రోజుల్లోనే అధిక ఉత్పత్తి సాధిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం కూడా పత్తు సాగు, వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తుందన్నారు.

## వానాకాలం వ్యాధులతో అప్రమత్తం

**హెచ్చరించిన మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్,జూలై6: వానాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు మూడంచెల విధానం అనుసరించాలని సూచించారు. పంచా యతీ రాజ్ సహా ఇతర శాఖలు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో వ్యాధుల పై అవగాహన కల్పించడం, వ్యాధి నిర్దారణ, చికిత్స వేగంగా అందించడం వంటివి చేయాలన్నారు. మంగళవారం వెంగళరావు నగర్?లోని ఇండియన్ ఇని?స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫీస్? నుంచి రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ పరిధి జిల్లాల్లో సీజనల్ వ్యాధులపై



మంత్రి హరీశ్ రావు టెలి కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ చేశారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి పూర్తి నియంత్రణలో ఉండేలా చూసుకోవాలన్నారు.

## నేటినుంచి కాకతీయ వైభవ వారోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

13వ తేదీ వరకు కాకతీయ వైభవ సప్తాహం నిర్వహించబోతున్నారు. ఈ సప్తాహం జరపాలన్న నిర్ణయాన్ని అకస్మాత్తుగా తీసుకున్నట్టు కనిపిస్తోంది. అధికారగణంలో హడావుడి మూడు, నాలుగు రోజుల నుంచే కనిపిస్తోంది. కాకతీయ ఉత్సవాలు జరపక దాదాపు పది సంవత్సరాలు అవుతోంది. మధ్యలో ఒకటీ రెండు సార్లు వారోత్సవాలంటూ వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. చాలా రోజుల తర్వాత సప్తాహం పేరుతో అధికారుల యంత్రాంగం హడావిడి చేస్తోంది.ఈ ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా పాల్గొనడానికి ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని జగదల్పూరులో కాకతీయుల వారసులుగా భావిస్తున్న కమల్ చంద్ర భంజ్ దేవ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. కాకతీయుల సామ్రాజ్యం అంతమైన దాదాపు 800 సంవత్సరాల అనంతరం కాకతీయుల వారసులు ఓరుగల్లు గడ్డపై ఒక చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని అడుగుపెడుతుండడంతో ఆసక్తి నెలకొంది. వరంగల్లుకు వస్తున్న ఈ కాకతీయుల వారసుడు కమల్ చంద్ర భంజ్ దేవ్ రాకపై తెలంగాణా ప్రజల్లో ఆసక్తి నెలకొని ఉంది. కాకతీయ సామ్రాజ్యంలో ప్రతాపరుద్రుడు చివరి రాజు. 1290 నుండి 1323 వరకు పాలించిన ప్రతాపరుద్రుడు ఢిల్లీ తుగ్లకుల దాడిలో ఓటమిపాలయ్యారు. గయాసొద్దీన్ తుగ్లక్ కుమారుడైన ఉలుఘ్ ఖాన్ చేతిలో ఓటమి చెందిన ప్రతాపరుద్రుడిని, తమ్ముడు అన్నమదేవుడిని, ఆయన మంత్రి గన్నమనాయకుడిని బందీలుగా చేసుకొని ఉలుఘ్ ఖాన్ ఢిల్లీ బయలుదేరాడు. ఓటమి అవమానాన్ని తట్టుకోలేక ప్రతాపరుద్రుడు ఉధృతంగా ప్రవహిస్తున్న యమునా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడనేది ఒక కథనం. వీరి వెంట ఉన్న ప్రతాపరుద్రుడి తమ్ముడైన అన్నమదేవుడు మార్గమధ్యంలో తప్పించుకొని దండకారణ్య ప్రాంతానికి పారిపోయాడట. అలా వెళ్ళిన అన్నమదేవుడు బస్తర్‌లో రాజ్యాన్ని స్థాపించేందుకు స్థానిక గిరిజనులను సమీకరించాడు. అన్నమదేవుడు సైన్యాన్ని సమకూర్చుకుని ఒకదాని తర్వాత మరొకటి రాజ్యాలను జయిస్తూ వచ్చాడు. వరంగల్‌లో కాకతీయులకు కాకతిదేవి ఎలా కులదేవతో, బస్తర్‌లోని అన్నమదేవుని వంశస్థులైన కాకతీయులకు దంతేశ్వరీదేవి ఆ విధంగా కులదేవతగా పూజలందుకుంటున్నది. దట్టమైన అటవీ ప్రాంతమైన బస్తర్ ప్రాంతాన్ని దండకారణ్యంగా పిలుస్తారు. బస్తర్‌లో కాకతీయ వంశస్తుల పాలన విషయానికి వస్తే 1223లో దండకారణ్యానికి వచ్చి రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చెబుతున్నారు. అలా కాకతీయుల వారసుడిగా ఉన్న కమల్ చంద్ర భంజ్ దేవ్ 1984లో జన్మించారు. బ్రిటన్‌లో కాన్వెంటరీ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ బిజినెస్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, అనంతరం పొలిటికల్ సైన్సులో పీజీ చేశారు. ప్రస్తుతం ప్రవీర్ సేన అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజాసేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. బస్తర్ కేంద్రంగా ఉన్న సర్వ సమాజ్‌కు అధ్యక్షుడిగా ఉన్నారు. యువకుడిగా, ఆధునిక భావాలు ఉన్న కాకతీయుల వారసుడిగా కమల్ చంద్ర వరంగల్, హైదరాబాదుల్లో పర్యటనకు వస్తున్నందున ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలుకనున్నారు. కాకతీయ వైభవ సప్తాహ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గణపురంలోని భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను ఆయన సందర్శించారు. కాకతీయ సప్తాహ వేడుకలను నిర్వహించనున్న నేపథ్యంలో కోటగుళ్లను పరిశీలించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఏడురోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కాకతీయ వైభవ సప్తాహం వేడుకలను కోటగుళ్లలో ఈనెల 12న ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు పూర్తి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేడుకల్లో పేరిణి, శివతాండవం, భరతనాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందులో స్థానిక విద్యార్థులకు ప్రాధాన్యమిస్తామన్నారు. కాకతీయుల చరిత్రపై చిత్రలేఖనం, వకృత్వ పోటీలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గిరిజన గురుకులాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య

మొదటిపేజీ తరువాయి..

రూపొందించాలని మంత్రి సత్యవతి అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం వడ్డించాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజిలెన్స్ అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు, దుప్పట్లు, గ్లాసులు, ట్రంకు పెట్టెలతో పాటు ఇతర సౌకర్యాలన్నీ అందేలా చూడాలని ఆదేశించారు. 10వ తరగతి వరకూ విద్యను అందిస్తున్న గురుకుల పాఠశాలల్లో ఇంటర్మీడియట్ వరకూ విద్యను అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ప్రైవేట్ రంగాల్లో కావాల్సిన నైపుణ్యాల కోసం స్టడీ సెంటర్లలో శిక్షణ అందించేలా ప్రణాళికను రూపొందించాలని మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులకు సూచించారు. ప్రతి స్టడీ సర్కిల్ లో ఫ్యాకల్టీ ఏర్పాటుతోపాటు, కంప్యూటర్లు, అత్యధిక సాంకేతిక మౌలిక వస్తువులను సమకూర్చాలని ఆదేశించారు. రాజేంద్రనగర్ లోని ఐఐటీ జేఈఈ ఎంసెట్ కోచింగ్ తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం, పరిగి, హయత్ నగర్, వరంగల్ లో ఈ ఏడాది కోచింగ్ సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం సీఎం కేసీఆర్ తీవ్రంగా కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ నిర్ణయాలని మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పారు.

## రేషన్ కార్డు దారులకు తీపికబురు

**10 కిలోల చొప్పున ఉచిత బియ్యం**

న్యూఢిల్లీ,జూలై6: రేషన్ కార్డు దారులకు తీపి కబురు. కేంద్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద%ా%. ఉచిత కోట కేటాయిస్తూ అమలు చేస్తోంది. ఆహార భద్రత కార్డులోని ప్రతి లబ్ధిదారుడికి ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం కేటాయించగా రాష్ట్ర ప్రభుత్వం మరో ఐదు కిలోలు కలిపి పది కిలోల చొప్పున అందిస్తూ వస్తుంది. ఉచిత బియ్యం పథకం కాలపరిమితి మార్చి కోటతో ముగియడంతో కేంద్ర మరోసారి సెప్టెంబర్ వరకు ఈ పథకాన్ని పొడిగించింది. అయితే ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా ఏప్రిల్, మే మరియు జూన్ నెలలో ఉచిత బియ్యాన్ని పంపిణీ చేయడం సాధ్యం కాలేదు. రూపాయి కిలో చొప్పున అందించారు. అయితే గత నెల చివరలో మాత్రం నెలసరి కోట పంపిణీ గడువు ముగియగానే యూనిట్కు ఐదుగుళ్లలో చొప్పున అందించింది. ఈ నెలలో మాత్రం 10 కిలోల చొప్పున పంపిణీ చేయనుంది. ఆహార భద్రత కార్డు కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా యూనిట్కు పది కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ కానుంది. ఈ నెల నుంచి ఉచిత బియ్యం కోట పంపిణీ ప్రారంభిస్తున్నట్లు ఇప్పటికే అధికారులు వెల్లడించారు.



లింగాలఘనపురం మండలం కుందారం గ్రామ రైతు వేదికలో కందుల మినికిట్ ( పి.ఆర్.జి. 176), రైజోబియం కల్చర్ (విత్తన శుద్ధి) పాకేట్స్ గ్రామానికి చెందిన ఉత్తమ రైతు గుగ్గిల నాగరాజు కు అందజేసిన ఎఇఒ అపూర్వ

## నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం

### ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**మానకొండూర్ జులై 06 (ప్రజామంటలు):** ప్రతి నిత్యం ప్రజాసేవకై ఆరాట పడుతూ ప్రతి క్షణం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికై పోరాటం చేస్తూ ప్రజల గుండెల్లో తనకంటూ ఓ ప్రత్యేకమైన చోటు సంపాదించికుంటూ, ప్రజాసేవ లో



దూసుకెళ్తున్న రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా ఆయన తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్, నల్లగొండ, పోలంపల్లి, నర్సింగాపూర్, మొగిలిపాలెం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. వేకువ జామున కురిసిన వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రజాసేవే లక్ష్యంగా తన పర్యటన కొనసాగిస్తూ ఆయా గ్రామాల్లో కాలి నడకన పర్యటిస్తూ ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ అక్కడికక్కడే పరిష్కరించారు. ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి తల్లులకు కళ్యాణాలక్ష్మి చెక్కులు మరియు చెల్లెలకు చీరలు పంపిణీ చేయగా, తోబుట్టు లాంటి రసమయికి మహిళలు నొదుట తిలకం దిద్దుతూ మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఆయనతో పాటు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచ్ రావుల రమేష్, రాష్ట్ర ఇఫ్కోడైరెక్టర్ దేవేందర్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ జన్మదినం సందర్బంగా రక్తదానం



**జగిత్యాల జూలై 06 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ విద్యార్థి నాయకులు బోగోజి ముకేశ్ కన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు సందర్బంగా స్థానిక ఓల్డ్ హైస్కూల్ లో రక్త దానం కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. చైర్పర్సన్ మాట్లాడుతూ.... అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పదని రక్తదానం చెయ్యడం వలన ఆరోగ్యంగా ఉంటమని ప్రతి 3 నెలలకి ఒక్కసారి ఆరోగ్యవంతులు ఎవరైనా సరే రక్తదానం చేయవచ్చని తెలుపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు రక్తదానం పై అవగాహన కల్పించారు. అలాగే రక్తదానం చేసిన నాయకులను విద్యార్థి విద్యార్థులను అభినందిచినారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సిలర్స్, నవీన్, కప్పల శ్రీకాంత్, వొళ్లెం మల్లేశం, రాజుకుమార్, కార్మిక సంఘమ్ అధ్యక్షులు కొంగర. పవన్, తొలిప్రేమ శ్రీనివాస్, పాలోజీ సత్యం, ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య, సంకె. మహేష్, మోహన్, క్రాంతి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**జగిత్యాల జూలై 06 (ప్రజామంటలు):** జన సంఘ్ వ్యవస్థాపకులు భారత తొలి పరిశ్రమల శాఖ మంత్రి, హిందూ మహాసభ పూర్వ అధ్యక్షులు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బుధవారం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ మాట్లాడుతూ.... శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ భావజాలంతో, జాతీయ సమైక్యత కోసం ఎంతగానో కృషి చేశారని, 370 ఆర్టికల్ రద్దు కోసం ఆయన ఎంతగానో తపన



చెందారని పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే అప్పటి ప్రధాని నెహ్రూ జాతి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మంత్రి పదవి త్యజించారని జన సంఘ్ స్థాపించారని గుర్తు చేశారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాల కనుగుణంగా భారతీయ జనతా పార్టీ పెద్దలు ప్రధాని నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కొందరు సూడో సెక్యులర్ వాదులు 370 రద్దుకు వ్యతిరేకంగా జాతి వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఇటువంటి వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొక్కు గంగాధర్, రాగిళ్ల సత్యనారాయణ, చిలుక మరి మదన్మోహన్, పుప్పాల సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, పవన్ సింగ్, లింగంపేట రాజన్న, నక్క జీవన్ విజయ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

**రాయికల్ జులై 06 (ప్రజామంటలు):** నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ హనుమండ్ల రాజారెడ్డి అన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ 9వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ లు హనుమండ్ల రాజారెడ్డి, నడిపెల్లి వెంకటేశ్వర్ రావు హాజరై 2022-23 సంవత్సర నూతన అధ్యక్షులుగా ఎద్ధండి దివాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి రంజీత్, కోశాధికారి కడకుంట్ల నరేష్, ఉపాధ్యక్షులు మచ్చ శేఖర్, శ్రీనివాస్, జీఎస్టీ కోఆర్డినేటర్లు కట్ల నర్సయ్య, మోసారపు శ్రీకాంత్, పారి పెల్లి శివ ప్రసాద్, ఎల్ సీఐఎఫ్ దాసరి గంగాధర్, మెంబర్షిప్ చైర్మన్ గా కొయ్యేడి మహిపాల్, కట్కం కళ్యాణ్ లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... గత సంవత్సరం నిరుపేదల కోసం 137 సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు. శుద్ధ నీటి కేంద్రం, బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు,మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యత,పర్యావరణ పరిరక్షణ,విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన, ఆరోగ్యం, నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు ఎద్ధండి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, ఎస్ఐ కిరణ్ కుమార్, ఎల్ సి ఐఎఫ్ కో ఆర్డినేటర్ గుంటుక చంద్రప్రకాశ్, చాప కిషోర్, జోన్ చైర్పర్సన్ రమాకాంత్, మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్, డిసీలు బత్తిని భూమయ్య, కాటిపెల్లి రాంరెడ్డి, కౌన్సిలర్లు లయన్ మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్, మ్యాకల అనురాధ, మహేందర్, మహేష్, సాయికుమార్, క్లబ్ సభ్యులు చౌడారపు లక్ష్మీనారాయణ, వాసం స్వామి, గంప ఆనందం, వాసం ప్రసాద్, బొడగం అంజిరెడ్డి, బొమ్మకంటి నవీన్, రాజు, ఆంజనేయులు, జక్కుల చంద్రశేఖర్, ఆదిరెడ్డి, అనీల్, జగన్, ప్రవీణ్, వేణు, నాగభూషణం, శ్రీనివాస్, రామ్ ప్రసాద్, సుదర్శన్, మురళి, వెంకట్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### జూలై 7 నుండి ప్రారంభమయ్యే కాకతీయ కళా ఉత్సవాలను పురస్కరించుకొని

# కాకతీయ కళోత్సవాలకు కదలిరండి

పాటజి
పల్లవి:
కదలిరండి కలిసి రండి కాకతీయ కళోత్సవాలకు
తెలుసుకోండి తెలుపరండి కాకతీయ కళా వైభవాన్ని కన్నుల పండువగా చేసుకుందాం రండి కనువిప్పు కలిగేలా చేద్దాం లెండి..
చరణం:
పరాక్రమవంతుడైన ప్రతాప రుద్రుని పాలన గొప్పతనాన్ని కొని యాడుకొని
వీరనారి రాణి రుద్రమదేవి పోరాట పటిమను గుండెలకద్దుకొని కడుగరువంగా కొని యడుకోని
చరణం:
రామప్ప శిల్పాల రమ్యతను వీక్షించడానికి నందీశ్వరుని నాట్య భంగిమలు ఆస్వాదించుకుని
పాకాల చెరువు పరవళ్ళు తొక్కే అలల సవ్వడి ఆకట్టుకోని
చరణం:
రాతి కట్టడాలతో కట్టిన చెరువులతో నీటి ఊటలు భూగర్భ జలాలతో నిండుకొని పాడిపంటలతో పచ్చని పల్లెలను చూసి పరవశించి సుఖశాంతులతో జీవించిన ప్రజల సుమధుర ఘట్టాలను గుర్తు చేసుకోని వేయి స్తంభాల గుడి చూడ మనకు వేయికనులు ఉన్న చాలు అని తెలుసుకొని
చరణం:
పేరిణి నృత్యంతో పులకించిన నేల ఇది జానపద కళలు కళాకారులతో జావలి లుజాలువారిన గాన వెదికిది
సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు నెలువైన నేల ఇది భాగవతం. ఇతిహాసాలు నా గొడవ. కోటి రతనాల వీణకు కొలువైన నేల ఇది
చరణం:
రత్నాలు వజ్రాలు వైడూర్యాల రాశులతో చూడముచ్చటగా సాగిన కాకతీయుల పాలన కమనీయం కడు రమణీయం కండ్లు మిరమిడ్లు కొలిపే దివ్యకాంతులతో ఆకలి దప్పిక లేని అపురూప దృశ్య కావ్యం
చరణం:
బంగారు చీరలు వజ్రాల రవికలు అలంకరించిరి కాకతీయ అతివలు నడయాడిన నేల ఇది మంచికి మార్పుకు వేదికై నిలిచింది ప్రజలకు ప్రగతికి చేరువై నా శుభ శకునమిది
చరణం:
బొమ్మెర పోతన పాలకుర్తి సోమన్న మహాకవులకు జన్మనీ ఇచ్చిననెల ఇది జీ.వై.గిరి, శంకరన్న, సారంగపాణి



జాలువారిన గానామృతాలతో పులకించిన నెల ఇది
చరణం:
కరువు కాటకాల భారీ నుండి కాపాడడానికి సహాయక చర్యలు సత్వరమే తీసుకుంది ప్రజా సంక్షేమానికె పట్టము కట్టిరి ప్రజల సేవకి పాత్రులై నిలిచే
చరణం:
ఐలోని మల్లన్న శివకేశవ అలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలువైయి కొలువై ఉండే దొడ్డి కోరయ్య షేక్ బందగి చాకలి ఐలమ్మ పోరాటపు వారసత్వాన్ని పునికి పుచ్చుకొనిరి
చరణం:
సైనికులలో ధీరత్వాన్ని నింపుటకు పేరని నృత్యం ప్రేరణగా నిలిచే, అపురూప కట్టడాలకు ఆనవాలై నిలిచెను వ్యవస్థలో ఉన్న గుళ్ళు గోపురాలు గుండెలకు హత్తుకునె
చరణం:
గొప్ప చారిత్రక నేపథ్యం కలిగిన కాకతీయ కట్టడాలను కాలగర్భంలో కలిసిపోకుండా కంటి పాపవలె కాపాడుకుందాం
కమనీయమైన కావ్యంల చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించుదాం.
రచన:
జనగామ శంకర్,
తెలంగాణ సాంస్కృతిక సారధి, జనగామ.

# సన్మానాలు బాధ్యతలను గుర్తు చేస్తాయి

### ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా. సంపత్ రావు

**వరంగల్ జులై 06 (ప్రజామంటలు):** నాయకత్వంలో ఉన్న వారికి చేసే సన్మానాలు వారి బాధ్యతలను గుర్తు చేస్తాయని ఇండియన్ మెడికల్ అసోసయేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డా. ఎం సంపత్ రావు అన్నారు. మంగళవారం రాత్రి ఐ ఎం ఏ భవన్ లో 320ఎఫ్ జిల్లా ఆద్వర్యంలో డాక్టర్స్ డే సందర్భం పురస్కరించుకొని డాక్టర్స్ హానరింగ్ జిల్లా ఛైర్మెన్ డా. జే. బాలాజీ సౌజన్యంతో నిర్వహించిన డాక్టర్ల సన్మానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా గవర్నర్ కన్న పరశు రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా. సంపత్ రావు మాట్లాడుతూ కోవిడ్ కాలములో వైద్యుల సేవా పనితీరును ఆయన గుర్తుచేశారు. వైద్యుడు ప్రవృత్తిగా ఏ రంగంలో ఉన్నా విరామమ్మెరుగని రీతిలో పని చేస్తారనడానికి డా. బి.సి. రాయ్ జీవితం నిదర్శనం, ఈ తరానికి ఆదర్శం కూడా అని అన్నారు. జాతీయ డాక్టర్స్ డే సందర్భం పురస్కరించుకొని లయన్స్ వైద్యులను సన్మానించడం అభినందనీయం అన్నారు. ఐఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ ఎలక్ట్ డా బి. ఆర్. రావు, తక్షణ పూర్వ అధ్యక్షుడు డా. డి. లావకుమార్ రెడ్డి, లయన్స్ నాయకులు ఉప జిల్లా గవర్నర్ లు ఎన్. వేంకటేశ్వర రావు, కుందూరు వెంకట్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ లు ముచ్చ రాజిరెడ్డి, పోకల చందర్, టి. లక్ష్మి నరసింహ రావు, రెడ్ క్రాస్ సొసైటీ జాతీయ నాయకుడు డా. పి. విజయచందర్ రెడ్డి, మహబూబాబాద్ ప్రిన్సిపాల్ డా జే. వేంకటేశ్వర్లు, తదితరులు సన్మాన గ్రహీతల ను అభినందించారు. అవిభక్త వరంగల్ జిల్లాలో ని వైద్యాధికారులు ఏ. మహేందర్, పి. సుగునాకర్ రాజు, నల్ల సురేందర్ రెడ్డి, శేషు మాధవ్, గిరిధర్ రెడ్డి, సాంబశివరావు, వెంకటరమణ, కాలిప్రసాద్, సిహెచ్. రాజమౌళి, బి. బాలాజీ, నాగార్జునరెడ్డి, జగదీష్, తాళ్ళ రవి, ఏ. శ్రీనివాస్, బి. లక్ష్మీనారాయణ, ఎం సుదీప్, పూజారి రఘు, స్వప్న రాథోడ్, సుదార్ సింగ్, రాజిరెడ్డి, సరోజ తదితరులను శాలువ, ధ్రువపత్రము, జ్ఞాపికలతో




ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లయన్ నాయకులు నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్, చంద్రగిరి ప్రసాద్, కృష్ణాజీవన్ బజాజ్, డా. అజీత్ కుమార్, ఆకుల మహేష్ కుమార్, దోర్నాల వేంకటేశ్వర్లు, గంగిషెట్టీ ప్రమోద్ కుమార్, రెగురి వెంకన్న, కే. రాంగోపాల్ రెడ్డి, డి. వెంకటస్వామి, ఉషా మార్తా తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్‌ల కోసం హైద్రాబాద్ తరలింపు



**జనగామ జూలై 06 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో గత వారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైనవారిని హైద్రాబాద్ తరలించారు. ఇందులో 14 మందికి ఆపరేషన్స్ అవసరమని నిర్ణయించి, గత వారం ఆపరేషన్స్ చేసుకున్న 11 మందిని ఉచితంగా బస్ లలో హైదరాబాద్ లోని ఎం.ఎస్. రెడ్డి లయన్స్ కంటి హాస్పిటల్ కి ఉచిత కంటి ఆపరేషన్స్ కోసం పంపించారు. కంటి అద్దాలు అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. కంటి జబ్బులకు సంబంధించిన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు కుతటి ఉప్పలయ్య, జోన్ చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, కృష్ణ జీవన్ బజాజ్, చిదురాల బాబు, సముద్రాల సందీప్, కృష్ణా రెడ్డి, తొడుపునూరి వెంకటనారాయణ, అనిత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




వోరగంటి యువసేన నాయకులు కత్తి రమేష్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మానకొండూర్ నియోజకవర్గ యువసేన టీం అధినేత తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర విభజనలో ఉద్యమ యోధుడు వోరుగంటి ఆనంద్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## దూలూరు గ్రామంలో డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 121 వ జయంతి

**కథలాపూర్ జూలై 06 (ప్రజామంటలు):** జనసంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ్



ప్రసాద్ ముఖర్జీ 121 వ జయంతి వేడుకలు బుధవారం రోజున బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దూలూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని పాఠశాల వద్ద మొక్కలు నాటారు. గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేసారు. అనంతరం బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... దేశసమగ్రత కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన నిస్వార్ధ దేశభక్తులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటే సత్యనారాయణ, దులూరు గ్రామ సర్పంచ్ దయ్య లక్ష్మీ నర్సయ్య, గాంధారి శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు నరెడ్ల రవీందర్ రెడ్డి, రాజు, నాగరాజు, క్యాతం జలంధర్, మీన్ రెడ్డి, గంగారెడ్డి, రాజేష్, లింగారెడ్డి, ప్రకాష్ కిశోర్, తెడ్డు మహేష్, పాల్గొన్నారు.

## విత్తన ప్రయోగ క్షేత్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారులు

**భీమదేవరపల్లి జూలై 06 (ప్రజామంటలు):** మండల క్లస్టర్ పరిధిలో గల అధిక సాంద్రత పత్తి విత్తనాల ప్రయోగ క్షేత్రాలను వ్యవసాయ శాఖ అధికారులు డిఏఓ




రవీందర్ సింగ్, ఏడీఏ దామోదర్ రెడ్డి, టెక్నికల్ ఏవో కమలాకర్ మంగళ వారం సందర్శించారు. అధిక సాంద్రత పత్తి విత్తన ప్రయోగ క్షేత్రాలను సందర్శించిన అనంతరం మొక్కల సాంద్రతను పెంచడానికి వెంటనే పో గుంటలను పెట్టమని సూచించారు. కలుపు నివారణ చర్యలు సత్వరమే చేపట్టాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అఫ్జల్ పాషా, పత్తి పంట ప్రధాన శాస్త్రవేత్త డా. తిరుమల రావు, ఏరువాక కేంద్రం వరంగల్ సమన్వయ కర్త డా. నరసయ్య, డా. అనిల్ కుమార్ రైతులు మార్పాటి చెన్నారెడ్డి, మారుపాటి జీవన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, అంజలి, రాశి కంపెనీ రమణారెడ్డి, హరీష్ ఇతర రైతులు పాల్గొన్నారు.



జనగామలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 36 వ వర్ధంతి సందర్భంగా ధళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన దళిత రత్న డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, తిప్పారపు విజయ కుమార్, బోట్ల శ్రీనివాస్, గిరిమల్ల రాజు, కన్నారపు ఉపేందర్, ప్రభాకర్, జేరిపోతుల పరశురాములు, ఉడుగుల సాగర్, కన్నారపు పరశురాములు, రొండ కిష్టయ్య.



జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసిన తెరాస గ్రామ అధ్యక్షుడు గంగారెడ్డి. వారితో పాటు పాల్గొన్న సర్పంచ్ సరోజన, రాజి రెడ్డి, రొండి రెడ్డి, ఎంపిటిసి మహేష్, పులి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేశ్, కుడుకల లక్ష్మణ్, మల్లేశం తదితరులు.

## జడ్పీ ఛైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**జగిత్యాల జూలై 06 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా



దావ వసంత సురేష్ బాధ్యతలు స్వీకరించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో దావ వసంత సురేష్ లకు టిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు యంఏ ఆరిఫ్, ఉపాధ్యక్షుడు జయంత్ నేత, భగవాన్ రాజ్ లు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.... జగిత్యాల జిల్లా అభివృద్ధి కార్యక్రమానికి జడ్పీ చైర్పర్సన్ అభివృద్ధి పథంలో ముందడుగులో వేస్తున్నారని ఏ సమస్యకైనా అహర్నిశలు కృషి చేసి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తున్నారని అన్నారు.

## బొలెరో వాహనంలో ఇసుక తరలింపు, పట్టుకున్న పోలీసులు




**గొల్లపల్లి జులై 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం చందోలి గ్రామ శివారులో బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా మానకొండూరు మండలం ఊటూరు గ్రామవాగు నుంచి అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బొలెరో వాహనం లో ఇసుక తరలిస్తున్న ముగ్గురిని చందోలి గ్రామ శివారులో పట్టుకొని, ఆ ముగ్గురిపై మరియు బొలెరో వాహన యజమానిపై కేసు నమోదు చేయడమైనది అని గొల్లపల్లి ఎస్సై దత్తాత్రి తెలిపారు.

## ఎస్టీ మినీ గురుకుల పాఠశాలకు ఫ్యాన్ల వితరణ



**మల్లాపూర్ జులై 06 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని స్థానిక ఎస్టీ మినీ గురుకుల పాఠశాలలో మల్లాపూర్ ఎంపిటిసి 1 ఆకుతోట రాజేష్ జన్మదిన సందర్భంగా రూ. 5000 విలువ గల ఫ్యాన్లను ప్రిన్సిపాల్ సుమలతకు అందజేశారు. ఇక్కడ టిఆర్ఎస్ వై మండల అధ్యక్షుడు మేకల సతీష్, వార్డు సభ్యుడు కుంట రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రుద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

### బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో

# శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**జగిత్యాల జూలై 06 (ప్రజామంటలు):** జన సంఘ్ వ్యవస్థాపకులు భారత తొలి పరిశ్రమల శాఖ మంత్రి, హిందూ మహాసభ పూర్వ అధ్యక్షులు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బుధవారం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ మాట్లాడుతూ.... శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ భావజాలంతో, జాతీయ సమైక్యత కోసం ఎంతగానో కృషి చేశారని, 370 ఆర్టికల్ రద్దు కోసం ఆయన ఎంతగానో తపన చెందారని పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే అప్పటి ప్రధాని నెహ్రూ జాతి వ్యతిరేక విధానాలకు



వ్యతిరేకంగా మంత్రి పదవి త్యజించారని జన సంఘ్ స్థాపించారని గుర్తు చేశారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాల కనుగుణంగా భారతీయ జనతా పార్టీ పెద్దలు ప్రధాని నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కొందరు సూడో సెక్యులర్ వాదులు 370 రద్దుకు వ్యతిరేకంగా జాతి వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఇటువంటి వారిపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొక్కు గంగాధర్, రాగిళ్ల సత్యనారాయణ, చిలుక మరి మదన్మోహన్, పుప్పాల సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, పవన్ సింగ్, లింగంపేట రాజన్న, నక్క జీవన్, విజయ్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా

**జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి**





**జగిత్యాల జూలై 06 (ప్రజామంటలు):** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని జగిత్యాల జిల్లా కలెక్టర్ గుగులోతు రవి అన్నారు. బుధవారం సాయంత్రం జగిత్యాల జిల్లా టి.యు.డబ్ల్యు. జే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, ప్రదీప్ అలాగే జగిత్యాల ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు, జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు బడుల్లో ఉచిత విద్యను అందించాలని, నివేశన స్థలాలు కేటాయించాలని, ప్రెస్ భవన్ కు స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.... త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని జర్నలిస్టులకు కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఒకే దఫాలో జర్నలిస్టుల అక్రిడేషన్ జరిచేయడం శుభపరిణామమని, నివేశన స్థలాలపై, ప్రైవేటు బడుల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను కల్పించేందుకు, ప్రెస్ భవన్ కు తాత్కాలిక భవనాన్ని ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులతోపాటు జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గము, సభ్యులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ మండల కన్వీనర్ గా రుద్రవరం శరత్ నియామకం

**హుస్నాబాద్ జూలై 06 (ప్రజామంటలు):** బహుజన్ సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎనగందుల శంకర్ ఆధ్వర్యంలో ఈసి సమావేశం నిర్వహించడం జరిగింది. బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ మండల కన్వీనర్ గా రుద్రవరం శరత్ ను నియమించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... హుస్నాబాద్ పట్టణ అధ్యక్షునిగా పనిచేస్తున్న, నా పని విధానం గుర్తించి నియోజకవర్గ అధ్యక్షుల




వారు హుస్నాబాద్ మండల కన్వీనర్ గా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆధ్వర్యంలో హుస్నాబాద్ మండల కన్వీనర్ గా బాధ్యతలు ఇవ్వడం పట్ల సంతోషిస్తున్నాను. నేను మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనతో మాన్యశ్రీ కాన్సిరాం పని విధానంతో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బీఎస్పీ ఏనుగుర్తు ప్రచారం చేస్తూ హుస్నాబాద్ మండలంలో పార్టీ బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని నియోజకవర్గ అధ్యక్షులకు కమిటీకి హామీ ఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ లింగంపల్లి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు రోమాల బాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు, నియోజకవర్గం కోశాధికారి నీలికొండ బిక్షపతి, నియోజకవర్గ మహిళా కన్వీనర్ పులి నీరజ, వివిధ మండల కన్వీనర్లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

**ధర్మపురి పట్టణంలో జక్కు శ్రీదేవి ఇంటిలో శ్రీ లక్ష్మీ నరసింహామై ఫ్రెండ్స్ గ్రూపు ఆధ్వర్యంలో కిట్టి పార్టీ మహిళలు ఆషాడ మాసం పురస్కరించుకుని సామూహిక గోరింటాకు వివిధ ఆకారంలో బొమ్మలు వేసుకుని ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు.**



## ములుకనూరు సొసైటీని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారులు



**భీమదేవరపల్లి జూలై 06 (ప్రజామంటలు):** ములుకనూర్ సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటిని మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి డి. రవిందర్ సింగ్, ఎ. దామోదర్ రెడ్డి, వ్యవసాయ సంచాలకులు నర్సయ్య, డాట్ సెంటర్ సైంటిస్టు అనిల్ కుమార్, పత్తి శాస్త్రవేత్త తిరుమల్ రావు, మండల వ్యవసాయ అధికారి అఫ్జల్, టెక్నికల్ ఏ.ఓ కమాలాకర్ లు సందర్శించిన సందర్భముగా సంఘ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి రైతులకు అందిస్తున్న సంఘ సేవా కార్యక్రములను గూర్చి వివరించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారిని శాలువాతో సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మెట్ పల్లి జులై 06 (ప్రజామంటలు):** మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో మాజీ ప్రధాని జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జగ్జీవన్ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి,పట్టణ జనరల్ సెక్రెటరీ రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జిల్లా నాయకులు దుర్గం శేఖర్, అందే మారుతి పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జన్మదినం, రాయికల్ లో రక్తదాన శిబిరం

**రాయికల్ జులై 06 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకర్గ శాసన సభ్యులు డా. యం సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా రాయికల్



ప్రభుత్వ హాస్పిటల్ లో అబ్దుల కలామ్ హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ డోనార్ సొసైటీ వారి ఆద్వర్యంలో జిల్లా ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇట్టి రక్తదాన శిబిరంలో యువకులు నాయకులు కార్యకర్తలు ఎందరో సంజయ్ కుమార్ మీద అభిమానంతో స్వచ్ఛంద0గా రక్తదానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చేర్మన్ గండ్ర రమాదేవి, పట్టణ కౌన్సిలర్ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మరియు ఎంపీటీసీ, ఏఎంసి చేర్మన్ గన్నె రాజారెడ్డి, వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, ఫ్యాక్స్ చేర్మన్ ఏనుగు మల్లారెడ్డి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విన్, ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, నాయకులు ఇంతియాజ్, రాజేందర్, సొసైటీ అధ్యక్షులు మహ్మద్ అజారుద్దీన్, ప్రధాన కార్యదర్శి వన్నెల వికాస్, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు వేణుగోపాల్, ప్రకాష్, స్వరూపరాణి, నరేష్, మరియు వివిధ గ్రామాల నాయకులు టౌన్ నాయకులు పాల్గొన్నారు.

## బస్సు, బైక్ ఢీకొన్న ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలు

**భీమదేవరపల్లి జూలై 06 (ప్రజామంటలు):** బైకు ఆర్టీసీబస్సు ఢీకొన్న ఘటనలో ఒక్కరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన భీమదేవరపల్లి



మండలంలోని కొత్తకొండ పెట్రోల్ బంక్ సమీపంలో పోచమ్మ మలుపు వద్ద చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఏర్రోజు వినయ్ పల్సర్ బైక్ పై వెళ్తుండగా ఏదురుగా అక్కన్నపేట నుండి హనుమకొండ వెళ్ళే ఆర్టీసి బస్సు ఢీ కొట్టడం తో వినయ్ కు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్ లో హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తర లించి చికిత్స అంది స్తున్నారు. భాదితుని అన్న ఏర్రోజు రాజ్ కుమార్ ఆర్టీసి డ్రైవర్ మహేందర్ అజాగ్రత్త, అతివేగం వల్లనే ఆక్సిడెంట్ జరిగిందని ములుకనూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎల్పీజీ ధరల పెంపు యువజన కాంగ్రెస్ నిరసన




**ధర్మపురి జూలై 06 (ప్రజామంటలు):** అంబేద్కర్ చౌరస్తా వద్ద యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు ఎన్‌డిఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అధ్యక్షుడు సింహోరాజు ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మోడీ ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలను నిరంతరం పెంచుతూనే ఉందని, ఈరోజు మళ్లీ ఎల్పీజీ ధరలను పెంచడం వలన సామాన్యులకు భారంగా వంట గ్యాస్ అయింది అని దీనివలన సామాన్యుడు బ్రతికే పరిస్థితి కనపడడం లేదు అని ధర్మపురి అసెంబ్లీ అధ్యక్షుడు సింహోరాజు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రందేని మొగిలి, అప్పం తిరుపతి, ఎండి. రఫియోద్దీన్, సర్ద సాయి కిరణ్, హరీష్, స్తంభంకాడి గణేష్, భరత్, నవీన్, రాజ్ కుమార్, నిరంజన్, అరుణ్, మల్లేశ్, రుషి, ఇషాక్, గణేష్, రాజు పాల్గొన్నారు.

## జగ్జీవంరాం కు నివాళి

**ధర్మపురి జులై 06 (ప్రజామంటలు):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రావ్ వర్ధంతి సందర్భంగా ఆ



మహనీయునికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల పరిషత్ అధ్యక్షులు ఎడ్ల చిట్టిబాబు, జడ్పిటిసి బత్తిని అరుణ, పిఎసిఎస్ జైన సింగిల్ విండో చైర్మన్ సౌల్ల నరేష్, అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐనాల ప్రవీణ్ కుమార్, మండల పంచాయత్ అధికారి ఉప్పారపు నరేష్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పుట్టినరోజు సందర్భంగా శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, రాధిక దంపతులు



జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ళ బావి సమీపంలోని రజక సంఘము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మడేలేశ్వర సహిత వీరమ్మ బోనాల పండగకి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. వెంట పాల్గొన్న కౌన్సిలర్స్ బాలే లత శంకర్, కప్పల శ్రీకాంత్, రజక సంఘము సభ్యులు పెద్దింటి రాజు, మరిపెల్లి పోచాలు, రమేష్, విజయ్, తిరుపతి

# వరల్డ్ జునోసిస్ డే..

### బోయిగూడ వెటర్నరీ హస్పిటల్ లో యాంటీ రేబీస్ వ్యాక్సిన్లు

### 920 పెట్ డాగ్స్, క్యాట్స్కు ఉచితంగా వ్యాక్సిన్

**సికింద్రాబాద్ జులై 06 (ప్రజామంటలు):** జంతువుల నుంచి మనుషులకు , మనుషుల ద్వారా జంతువులకు ప్రమాదకర వ్యాధులు సంక్రమించకుండా రేబీస్ వ్యాధి నిరోధక వ్యాక్సిన్లు దోహదపడుతాయని బోయిగూడ వెటర్నరీ ఆసుపత్రి ప్రొ.పి. నాగరాజు అన్నారు. వరల్ట్ జునోసిస్ డే సందర్భంగా న్యూ బోయిగూడ లోని పీవీ నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్శిటీ అనుబంధ పశువైద్య శాలలో బుధవారం కుక్కలు, పిల్లులకు ఉచితంగా యాంటీ రేబీస్ వ్యాక్సిన్లు వేశారు. జీహెచ్ఎమ్సీ, ఇండియన్ ఇమ్యూనోలాజికల్స్, బ్రిలియంట్ ఫార్మా, ఇంటాస్, స్వాన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో 920 కుక్కలు, పిల్లులకు ఉచితంగా యాంటీ రేబీస్ వ్యాక్సిన్లు వేసినట్లు వివరించారు. రేబీస్ వ్యాధి నిరోదక వ్యాక్సిన్ ను కొనుగొన్న ప్రముఖ శాస్త్రవేత్త సర్ లూయిస్ పాశ్చర్ తొలిసారిగా 1885 లో వ్యాక్సిన్ రోజైన జులై 6న ప్రపంచ వ్యాప్తంగా జునోసిస్ డే నిర్వహిస్తారని పేర్కొన్నారు. పెంపుడు జంతువులకు ఖచ్చితంగా యాంటీ రేబీస్ వ్యాక్సిన్లు వేయించాలని, దీనివలన ప్రమాదకర రేబీస్ వ్యాధి మనుషులకు సోకకుండ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, ఫిషరీస్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషన్ కుమార్, బోయిగూడ ఆసుపత్రి వైద్యులు డా. కే.సురభి, డా. అన్సారీ, డా. మోహిత, జీహెచ్ఎమ్సీ సికింద్రాబాద్ జోన్ వెటర్నరీ అధికారి డా. సరిత, సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై దాస సుధాకర్

**చిగురుమామిడి జూలై 07 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ములకనూరులోని మోడల్ స్కూల్ లో బుధవారం చిగురుమామిడి పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ జాగ్రుక్త దివస్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ మాట్లాడుతూ.... ఈ మధ్యకాలంలో ఎలక్ట్రానిక్ వస్తువులు అనగా కంప్యూటర్ , మొబైల్ ఫోను వాడకం పెరగడంతో మొబైల్ ఫోన్ల ద్వారా వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా మరియు లోన్ అప్లికేషన్ల ద్వారా ఆన్లైన్ షాపింగ్ ద్వారా అమాయకులైన ప్రజలను సైబర్ నేరస్తులు మోసం చేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా లేనట్లయితే బాధితులుగా మారాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. సైబర్ నేరం జరిగినట్లయితే వెంటనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్ లో పిటీషన్ నమోదు చేయవలెనని మరియు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 ను సంప్రదించాలని ఈ మధ్యకాలంలో లోన్ అప్లికేషన్ ల ద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఫేక్ గూగుల్ కస్టమర్ కేర్ సెంటర్ ల ద్వారా మరియు ఓఎల్ఎక్స్ ద్వారా నేరాలు జరుగుతున్నాయని వీటన్నిటి పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాషా, ఒదయ్యా, సమ్మయ్య పాల్గొన్నారు.





# అచ్చేదిన్ కాదు పేదోడి సచ్చేదిన్

### పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

### జిల్లా కార్యదర్శి చిదురాల సురేష్



**భీమదేవరపల్లి జూలై 06 (ప్రజామంటలు):** యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ మరియు రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లా ప్రతాప్ రెడ్డి మరియు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రేపల్లి రంగనాథ్ సూచనల మేరకు యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిదురాల సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ముల్కనూరు అంబేద్కర్ కూడలి వద్ద పెంచిన ఎల్పీజీ ధరలు తగ్గించాలంటూ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిదురాల సురేష్ మాట్లాడుతూ%ౌ%. మోడీ ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలను నిరంతరం పెంచుతూనే ఉందని, నేడు గ్యాస్ ధరలను మళ్ళీ పెంచిందని అన్నారు. ఇలాంటి పాలనను బీజేపీ నాయకులు అచ్చేదిన్ అంటున్నారు కాని యిది సచ్చేదిన్ అని వ్యాఖ్యానించారు. పెంచిన ఎల్పీజీ ధరలను తగ్గించకుంటే రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్రమోదీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ ప్రధాన కార్యదర్శి మీస మహేష్, సీనియర్ నాయకులు మాట్ల మొగిలి, రాకేష్, ప్రకాష్, జగన్, సుమన్, సిద్దు, గణేష్, నగేష్, శశి, సాయి, ప్రకాష్ పాల్గొన్నారు.

# పేద ప్రజల హక్కుల కోసం పాటు పడిన నేత బాబు జగజ్జీవన్ రాం

**జనగామ జూలై 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని బాబు జగజ్జీవన్ రాం విగ్రహం వద్ద ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్,ఎం.ఎస్. ఎఫ్ ఆధ్వర్యంలో 36 వర్ధంతి నిర్వహించగా ఈ కార్యక్రమానికి జనగామ ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కో కన్వీనర్ ఇనుముల అనిల్ మాదిగ అధ్యక్షత వహించగా ఎం.ఎస్. ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ ముఖ్యఅతిదిలుగా పాల్గొని మాట్లాడుతూ... ఈ దేశంలో అణగారిన కులాల గొంతుక బాబుజీ అని తన త్యాగ ఫలితమే సబ్బండ కులాల హాక్కులని, పేద ప్రజల కోసమే తన జీవితాన్ని అర్పించి, ఈ దేశం లోని అత్యధిక సంవత్సరాలు కేంద్ర మంత్రి స్థాయిలో పని చేసిన వ్యక్తి అని ఉప ప్రధాని, తాను చేపట్టినా ఏ శాఖ లో అయిన నూతన సంస్కరణలు తీసుకు వచ్చి అను నిత్యం పేద ప్రజలకు సేవ చేసిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి కి భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిర్మల భాస్కర్, గువ్వల రవి, పాకాల కుమారస్వామి, జేరిపోతుల మల్లయ్య నాయకులు గడ్డం సోమరాజు, ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు పాలమకుల శ్రవణ్ కుమార్, ఎం.ఎస్.ఎఫ్. నాయకులు బక్క వివేక్, కల్లెపు చందు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని టిఆర్ఎస్ పాలక వర్గం ఆధ్వర్యంలో ఓల్డ్ బస్ స్టాండ్ దగ్గర నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ కేక్ కట్ చేసి ప్రారంభించినారు. పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ఉపాధ్యక్షులు వొళ్ళం మల్లేశం, వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్ టిఆర్ఎస్ కౌన్సిలర్స్ కో అప్షన్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు





బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి జన్మదినం, జనగామ జిల్లా కేంద్రంలో మహా అన్నదానం. పాల్గొన్న బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి అనిల్ గౌడ్, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, కాసుల శ్రీను, అశోక్, చంద్రయ్య, హరి, బాలాజీ, శివాజీ.



గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ నిఖిల్ చేతనా కేంద్రం జగిత్యాల శాఖ కు చెందిన సభ్యులు సిరిసిల్ల మధుసూదన్, అంగరి మహిపాల్, కొండూరి కళ్యాణ్, బండ్ల భూమానందం, బుక్క గంగాధర్, చింతకింది హితేష్ తదితరులు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రం నుండి సైకిల్ యాత్ర గా బయలు దేరారు. ఈ నెల (ఆదివారం) 10వ తేదీ వరకు పులిమామిడి శ్రీ నిఖిల్ చేతనా కేంద్రం వరకు సైకిల్ యాత్ర కొనసాగును.

## అంగన్ వాడీ సెంటర్లో నాణ్యత లేని కోడిగుడ్లు

**రఘునాథపల్లి జూలై 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి



మండలంలో కేంద్ర ప్రభుత్వం అంగన్ వాడి సెంటర్లకు పంపిణీ చేస్తున్న సరుకులు కోడిగుడ్లు, నాణ్యతలేని వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టిక ఆహారంలో ఇచ్చే గుడ్లు కరాబైనవి వస్తున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. వాటి పై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కరీంనగర్ లో వచ్చే ఆదివారం జరగబోయే కుమ్మరుల పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావుని కలిసి ఆహ్వాన పత్రిక అందించిన కుమ్మరి సంఘం నాయకులు. అనంతరం పోచమ్మ తల్లి బోనాల కరపత్రంను ఆవిష్కరించిన మేయర్ సునీల్ రావు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com